నగరంలో అసాంఘిక శక్తులను కట్టడి చేయాలి: సీపీఐ

విశాలాంధ్ర-కడప రూరల్ : పోలీసుల నిర్లక్ష్యం వల్ల కడప నగరంలో రోజురోజుకు అసాంఘిక శక్తుల అరాచకాలు పేట్రేగిపోతున్నాయని సిపిఐ నగర కార్యదర్శి యన్. వెంకట శివ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం మున్సిపల్ గ్రౌండ్ కు వెళ్లి వచ్చే ఓ మహిళ మెడలో నుంచి బంగారు గొలుసును చైన్ స్నాచర్స్ దొంగలించిన నేపథ్యంలో శుక్రవారం స్టేడియం సిబ్బంది వాకింగ్ కోసం వచ్చే మహిళలను మెడలో బంగారు గొలుసులు లేకుండా రండి దొంగతనాలు జరుగుతున్నాయని చెప్పడం విడ్డూరం. వాకింగ్ కోసం, కూరగాయలు ఇతర పనులకు మహిళలు పగటి సమయాల్లో కూడా బయటికి రావాలంటే భయపడే పరిస్థితి ఉండటం దారుణం. ఈమధ్య రవీంద్రనగర్ లో గంజాయి బ్యాచ్ హల్ చల్ చేసిందన్నారు. పండుగ సమయాల్లో వై వి స్ట్రీట్, బి కే యం స్ట్రీట్‌లల్లో దొంగల హవా పెరిగిందని, వీటిపై పదుల సంఖ్యలో పోలీస్ స్టేషన్ లల్లో ఫిర్యాదులు ఉన్నాయన్నారు. నగరంలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోను గొలుసు దొంగలు, మట్కా బీటర్ లు, గంజాయి జులాయ్ బ్యాచ్ లు, రౌడీ బ్యాచ్ లు, ఈవ్ టీజర్స్ తదితరుల అరాచకాలు ఎక్కువ అవుతున్నాయన్నారు. ప్రతిరోజు, ఉదయం సాయంత్రం జన సమర్ధ ప్రాంతాల్లో పెట్రోలింగ్ పెంచాలని, అన్ని ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు అసాంఘిక శక్తులను కట్టడి చేయాలన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ

విశాలాంధ్ర - వల్లూరు : వల్లూరు మండలం పెద్ద పుత్త గ్రామంలో సుమారు 50 నిరుపేద కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ చేసినట్లు మాజీసర్పంచ్ తాడిగోట్ల వీరారెడ్డి కుమారుడు రాఘవరెడ్డి తెలిపారు. శుక్రవారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పుత్తా నరసింహారెడ్డి ఆదేశాల మేరకు ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పెద్ద పుత్త గ్రామం లోని నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ మాసంలో రంజన్ తోఫా ను నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వంలో ప్రతి ముస్లిం సోదరునికి చంద్రబాబు నాయుడు రంజాన్ తోఫా అందించేవారు. కానీ ఇప్పుడు ఏ ఒక్క సంక్షేమ పథకం కూడా మైనారిటీలకు సక్రమంగా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు బంగారు సుదర్శన్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, అంజని భాష, రామచంద్ర రెడ్డి ,రాజా రెడ్డి, వెంకటశివారెడ్డి, ఓబులేసు స్థానిక మైనార్టీ నాయకులు, మహిళలు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి: డాక్టర్ ప్రదీప్

విశాలాంధ్ర-పులివెందుల : ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని డాక్టర్ ప్రదీప్ అన్నారు. పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా:ప్రదీప్ ఆధ్వర్యంలో శుక్రవారం ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి నిల్వలున్న నీటి తొట్టెలలో అబేట్ పిచికారీ చేసి, మలేరియా, డెంగ్యూ వ్యాధుల అవగాహనా కోసం ర్యాలీ నిర్వహించి, కరపత్రాలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. డెంగ్యూ లక్షణాలు ఉన్నట్లు అయితే పులివెందుల ఏరియా హాస్పిటల్ లో రక్తపరీక్షలు చేయించుకొని వ్యాధి నిర్ధారణ అయిన తరువాత మందులు వాడాలి అని డా:ప్రదీప్ అన్నారు. సబ్-యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడు తూ ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని ప్రతి ఒక్కరు దోమతెరలు వాడాలని, పనికిరాని డబ్బాలు ప్లాస్టిక్ సామానులు ఊరికి దూరంగా ఉంచాలని, భోజనానికి ముందు సబ్బుతో చేతుల శుభ్రం చేసుకోవాలని వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. కార్యక్రమములో సి.హెచ్.ఓ కృష్ణవేణి, ఆరోగ్య విస్తరణ అధికారి సతీష్ కుమార్, సూపర్ వైజర్ జగదీష్, రమణమ్మ ఆరోగ్య కార్యకర్తలు నరేష్, సతీష్, సువార్త, నిర్మల, శివ లక్ష్మి పాల్గొన్నారు.

నేత్రదానం చేసిన బాల నరసింహారెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: సింహాద్రిపురం మండలం బిదినంచెర్ల గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు సద్దల బాలనరసింహారెడ్డి (85 సంవత్సరాలు) నేత్రదానం చేశారు. గురువారం రాత్రి ఆయన మరణించడంతో భార్య లక్ష్మీనరసమ్మ, కుమారులు శ్రీనివాసరెడ్డి, రవీంద్రరెడ్డి, కుమార్తె కృష్ణవేణిలు నేత్రదానానికి అంగీకరిస్తూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్రనిధి అధ్యక్షులు రాజుకు సమాచారం ఇవ్వడంతో నేత్రనిధి టెక్నీషియన్ హరీష్‌తో కలిసి హుటాహుటిన మృతుని గ్రామానికి వెళ్లి వారి స్వగృహం నందు గల పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపినట్లు రాజు తెలిపారు. రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టి లో కలిసి పోయే శరీరంలోని నేత్రాలు మట్టి పాలు కాకుండా శోకంలో ఉన్న కుటుంబ సభ్యులు మనసు నిబ్బరం చేసుకుని మానవతా దృక్పధం తో స్పందించి అంధత్వ నివారణకు తోడ్పాటు అందిస్తూ నేత్రదానానికి అంగీకారం తెలుపుతూ 9966509364, 7093204537లకు సమాచారం అందించినట్లు అయితే మరణం తరువాత కూడా మనిషి కళ్ళు సంజీవంగా ఉండేలా అంత్య క్రియలకు ఎలాంటి భంగం కలగకుండా కార్నియాలను సేకరించి అంధులకు చూపు ఇచ్చే ఈ బృహత్కార్యాన్ని ప్రతికుటుంబం ఒక సంప్రదాయంగా అలవరచుకోవాలని కోరారు. నేత్రదానానికి అంగీకారం తెలిపిన కుటుంబ సభ్యులను బంధువులు, సన్నిహితులు, గ్రామ పెద్దలు, సేవాసమితి సభ్యులు తదితరులు కృతజ్ఞతాభినందనలు తెలిపారు.

ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర-కొండాపురం: ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల వ్యాధుల వ్యాప్తి అరికట్టవచ్చని మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగ లక్ష్మిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఓబన్నపేట పునరావాసా కాలనీలోని గండ్లూరు గ్రామంలో పర్యటించారు. ఈ సంధర్భంగా ఆయన గ్రామస్థులతో మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో పాటు, ఇంటి లోని నీటి తొట్లు, మంచినీటి కుండలు శుభ్రం చేసుకోవాలని, దోమటు కుట్టకుండా ప్రతి ఒక్కరు దోమతెరలు వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాముడు, ఏఎన్ఎం సంజమ్మ, ఆశా కార్యకర్త సుజాతలు పాల్గొన్నారు.

ఇంత నిర్లక్ష్యం ఏలా..!

పొంచి ఉన్న ప్రమాదం- పట్టించుకోని ట్రాన్స్‌కో అధికారులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌కో అధికారుల నిర్లక్ష్యానికి ప్రతీకలుగా అనేక ఒరిగిన స్థంభాలు, కిందకు వేలాడుతున్న తీగలు, షాక్ కొడుతున్న ఇనుప స్థంభాలు దర్శనం ఇస్తున్నప్పటికీ సంబందిత యంత్రాంగం ప్రేక్షక పాత్ర పోషిస్తూ మిన్నకుండిపోవడం కనిపిస్తోంది. ముఖ్యంగా ఆర్టీపీపీ రోడ్డులోని సచివాలయం ఎదురుగా ఓ ఇనుప విద్యుత్ స్థంభం ఉంది. దీనికి 11కెవి తీగలతో పాటు సాధారణ తీగలు కూడా ఉన్నాయి. ఈ స్థంభానికి వర్షం వచ్చిన సమయాల్లో విద్యుత్ సరఫరా అవుతోంది. ఇది నిన్న మొన్నటి మాట కాదు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశాల్లో ఒకటికి మూడు దఫాలు ఈ విషయంపై గ్రామ ఎంపీటీసీ సభ్యులు నవీన్‌కుమార్ ప్రస్తావించిన విషయం తెలిసిందే. సదరు విద్యుత్ స్థంభానికి కరెంటు సరఫరా అవుతుండడంతో దీనిని ముట్టుకుంటే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం నెలకొంటుందన్న నేపథ్యంలో టైర్ల ట్యూబులు, ప్లాస్టిక్ కవర్లను చుట్టి ఉన్న దృశ్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఇంత ప్రమాదభరితంగా ఉన్న ఇనుప విద్యుత్ స్థంభాన్ని తొలగించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాల్సిన సంబందిత ట్రాన్స్‌కో యంత్రాంగం స్పందించకపోవడం వారి బాధ్యతా రాహిత్యానికి పరాకాష్టగా చెప్పుకోవచ్చు. పొరపాటున ఎవరైనా వర్షాకా లంలో సదరు స్థంభాన్ని తాకి ప్రమాదాలకు గురైతే గానీ అధికారులు స్పందించరే మోనంటూ స్థానికు లు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. కాగా ఎంపీటీసీ నవీన్‌కుమార్ మాట్లాడుతూ తాను ఇదివరకే పలు దఫాలు సమావేశాల్లో ఈ విషయంతో పాటు ఒరిగిన స్థంభాలు,కిందకు వేలాడుతున్న తీగల అంశాన్ని ప్రస్తావించినప్ప టికీ స్పందించక పోవడం శోచనీయమన్నారు. విద్యుత్ బిల్లులను ముక్కుపిండి వసూలు చేసు కుంటున్న సదరు శాఖ అధికారులు స్థంభా లను ఎందుకు ఏర్పాటు చేయరో తమకు బోధపడడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రాణనష్టం జరగక మునుపే అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్‌చేశారు. ట్రాన్స్ కో యంత్రాంగం స్పందించని పక్షంలో ఈ సమస్యపై తాను సోమవారం కడప కలెక్టరేట్‌లో జరిగే స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని ఆయన పేర్కొన్నారు.

ఘనజీవామృతంతో అనేక రకాల ఉపయోగాలు'

విశాలాంధ్ర-తొండూరు: ఘనజీవామృంతో అనేక రకాల ఉపయోగాలు ఉన్నాయని ఏపీఎమ్, సిసిలు అన్నారు. మండలంలోని మల్లెల యూనిట్ కు సంబంధించి తొండూరు గ్రామంలో కెపిపీ సర్వేలో భాగంగా ర్యాలీ నిర్వహించి ఘన జీవామృతంతయారు చేయు విధానం డెమో ద్వారా తయారు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయడం చాలా మంచిది ఎందుకంటే ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా భూమి ఆరోగ్యం బాగుపడుతుందన్నారు. ప్రకృతి పర్యావరణ ము సురక్షితంగా ఉంటుందని ప్రజల ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చు అన్నారు. అంతే కాకుండా రైతులు తక్కువ ఖర్చులతో పంటలు పండించు కోవడం జరుగుతుంది.అని రైతులకు సూచనలు ఇవ్వడం జరిగింది. అనంతరం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది యస్ డి ఏ ఐ వి రమణ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో ఘనజీవామృతం ఆఖరి దుక్కిలో ఎకరానికి 400 కేజీలు వాడినట్లయితే అనేక రకాలుగా ఉపయోగపడి అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. ఎల్2ఎన్ఎఫ్ విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రసాయన వ్యవసాయం చేయడం ద్వారా భూమి నిస్సారంగా మారి, బండబారిపోవడం జరుగుతుందన్నారు.. రైతులు ఏకపంట విధానం కాకుండా పలు పంటలు వేసుకుంటే ప్రధాన పంటఏదైతే ఉందో ఆ పంటకు చీడ పీడలు రాకుండా నివారించుకోవచ్చు కనుక తప్పనిసరిగా అంతర పంటలు వేసుకోవడం తెగుళ్ల నివారణకు కషాయాలు వాడుకోవడం వలన ఖర్చులు తగ్గుతాయి అని రైతులకు సలహాలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమం లో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సుమతిమరియు రైతులు పాల్గొన్నారు.

విధి రాసిన రెండు హృదయాల కథ 'రాధకు నీవేరా ప్రాణం' మీ జీ తెలుగులో ఈ నెల 24న ప్రారంభం

విశాలాంధ్ర- కడప కలెక్టరేట్ : తెలుగు ప్రేక్షకులకు వినోదం పంచడంలో తిరుగులేని ఛానల్ జీ తెలుగు. వినోదంతో పాటు ఊహించని మలుపులు, ఆసక్తికర కథనాలతో సాగే సీరియల్స్‌తో ఆకట్టుకుంటున్న జీ తెలుగు మరో సరికొత్త సీరియల్తో మీ ముందుకు రాబోతోంది. ప్రేక్షకులకు అసలైన వినోదాన్ని అందించడంలో ముందుండే జీ తెలుగు సరికొత్త కథనాలు, ఆలోచింపజేసే ఇతివృత్తాలతో ఆసక్తికర మలుపులతో సాగే సీరియల్స్‌ను అందిస్తూ అలరిస్తోంది. రెండు విభిన్న హృదయాల మధ్య సాగే సరికొత్త ప్రేమకథాంశంతో రూపొందుతున్న 'రాధకు నీవేరా ప్రాణం' సీరియల్ ఈ నెల 24 న ప్రారంభం, సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు రాత్రి 7:30 గంటలకు.. మీ జీ తెలుగులో ప్రారంభం కానున్న 'రాధకు నీవేరా ప్రాణం' తెలుగు ప్రేక్షకులకు ఓ సరికొత్త అనుభూతిని పంచబోతోంది. ఓ చిత్రకారిణి, ఓ పోలీసు అధికారి మధ్య సాగే ప్రణయగాథనే ఈ సీరియల్. ఇద్దరి జీవితాల్లో ప్రమాదం రూపంలో విధి నడిపించే కథతో సాగే ఈ సీరియల్ జీ తెలుగు ప్రేక్షకులకు దగ్గరవ్వబోతుంది. ఈ సీరియల్లో నిరుపమ్ పరిటాల, గోమతి ప్రియ జంటగా నటిస్తుండగా, చైత్రా రాయ్ కీలకపాత్రలో కనిపించనున్నారు. ఈ సీరియల్లో పోలీసు అధికారి పాత్రలో టెలివిజన్ సూపర్‌స్టార్ నిరుపమ్ పరిటాల మరోసారి జీ తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు వచ్చేస్తున్నారు. రాధికగా గోమతి ప్రియ నటిస్తుండగా, కార్తిక్ కృష్ణగా మీ ముందుకు రానున్నారు నిరుపమ్. "రాధకు నీవేరా ప్రాణం' సీరియల్లో భాగమైనందుకు చాలా ఆనందంగా ఉంది. కథ, కథనం, ఎమోషన్స్, వినోదం.. ఇలా అన్ని అంశాలను కలబోసిన కథ ఇది. ఇది ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుందని నమ్ముతున్నాను.

మతసామరస్యానికి ప్రతీక రంజాన్

విశాలాంధ్ర-పులివెందుల: మతసామరస్యానికి రంజాన్ ప్రతిక అని వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వర ప్రసాద్, వైఎస్ మదన్‌మోహన్‌రెడ్డిలు అన్నారు. రంజాన్ సర్వదినం పురస్కరించుకుని వైసీపీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక విజె పంక్షన్‌హాలులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులు సుమారు నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు చేయడం శుభపరిణామన్నారు. ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు.

వేంపల్లెలో: మైనార్టీ కార్పోరేషన్ మాజీ డైరెక్టరు షబ్బీర్ స్వగృహంలో శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ విందులో టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి, టీడీపీ సీనియర్ నేతలు మల్లేల లింగారెడ్డి, రెడ్యెం వెంకట సుబ్బారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తూగుట్ల మధుసూదన్‌రెడ్డి, నాయకులు సింగారెడ్డి రామమునిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, హేమాద్రిరెడ్డి, ఎల్వీఆర్, డాక్టర్ ఎస్ఎఫ్ బాషా, ఆర్ఎమ్ఎస్ రోషా, బాలస్వామిరెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అన్నదానం

విశాలాంధ్ర- నందలూరు: రాష్ట్ర బిసి నాయకులు గోపీనేని హిమగిరి యాదవ్ కుమార్తె జ్యోతి శ్రీ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా మండలంలోని పలుచోట్ల వృద్దులకు, నిరుపేదలకు శుక్రవారం అన్నదానం కార్యక్రమం చేయడం జరిగినది. ఈ సందర్భంగా రాష్ట్ర బిసి నాయకులు గోపినేని హిమగిరి యాదవ్ మాట్లాడుతూ లేనివారికి ఒక పూట అన్నదానంతో మనసు సంతోష పడుతుందన్నారు. ఈ కార్యక్రమం గురుపాటి చిన్న రాయుడు, తదితరులు పాల్గొన్నారు.

బండి సుమంత్ ఆధ్వర్యంలో పోస్టుకార్డు ఉద్యమం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కేంద్రంలో నరేంద్ర మోడీ నేతృత్వంలో బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీపైన ఇతర పార్టీలపైన రాహుల్ గాంధీ పైన సాగిస్తు న్న కక్ష రాజకీయాలను నిరసిస్తూ ఆదాని అవినీతిపై ప్రశ్నిస్తూ శుక్రవారం కడప నగరంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి సుమంత్ కుమార్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డ్ ఉద్యమం జరిగింది. ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని బిజెపి కక్ష రాజకీయాలు రోజురోజుకు శృతిమించి పోతున్నాయని రాహుల్ గాంధీపై విపరీతమైన కక్ష ఎందుకు అని ప్రశ్నించారు. ఒక చిన్న కారణంతో రాహుల్ గాంధీకి రెండు సంవత్సరాలు శిక్ష పడటం ఆగమేఘాల మీద లోక్‌సభ సభ్యత్వం రద్దు చేయడం, బంగ్లాను ఖాళీ చేయించడం దురదృష్టకరమన్నారు. పోస్ట్ కార్డు ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధానమంత్రికి మూడు ప్రశ్నలు సంధించింది. గౌతమ్ ఆదానే బిజెపి పార్టీకి విరాళాలు రూపంలో ఎన్ని కోట్లు రూపాయలు ఇచ్చింది. ప్రధానమంత్రి మోడీ విదేశీ పర్యటన తర్వాత ఎన్ని విదేశీ కాంట్రాక్టులు ఆదానికి లభించాయి. ప్రపంచ సంపన్నుల జాబితాలో గౌతం ఆదాని 609 వ ర్యాంకు నుండి రెండవ ర్యాంకుకు చేరేందుకు అవలంబించిన చిట్కాలు ఏవి అని ఆయన ప్రశ్నించారు. పోస్టుకార్డు ఉద్యమాన్ని ప్రారంభించిన యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి సుమంత్ కుమార్ మాట్లాడుతూ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రాహుల్‌గాంధీ చేపట్టిన జోడో యాత్రతో కేంద్ర ప్రభుత్వం వెన్నులో వణుకుపుట్టిందని దాని పర్యవసానమే రాహుల్‌గాంధీని ఇబ్బందిపెట్టడం జరిగిందని వివరించారు. యువరక్తంతో దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవాలనే రాహుల్‌గాంధీ ధ్యేయాన్ని యువజన కాంగ్రెస్ ముందుండి పోరాడుతుందని రాజకీయాల్లో నాకు ఓనమాలు దిద్దించిన తల్లిదండ్రులకు, కాంగ్రెస్ పార్టీలో అపరచాణక్యుడు, సీనియర్ నాయకులు తులసీరెడ్డి అడుగుజాడల్లో ముందుకు వెళతానని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బండి జకరయ్య, సత్తార్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జా తిరుమలేష్, పొద్దుటూరు అసెంబ్లీ అధ్యక్షుడు వంశీ యాదవ్, బద్వేలు అసెంబ్లీ అధ్యక్షుడు మహబూబ్ బాషా, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, శివ, సూర్యుడు, చిన్న, ప్రభు కుమార్, కరీం తదితరులు పాల్గొన్నారు.

ఇమామ్‌లకు, మౌజన్‌లకు వెంటనే గౌరవ వేతనం చెల్లించాలి



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జిల్లా పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ, రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షుడు జిలాని భాష మాట్లాడుతూ మైనార్టీ సోదరి సోదరీమణులందరికీ కూడా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ రంజాన్ పండుగను అందరూ కూడా సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆ అల్లా దీవెనలు ఎల్లప్పుడూ మీతో ఉంటాయని ఆశిస్తూ.... ప్రభుత్వం గత నాలుగు నెలలుగా ఇమామ్‌లకు, మౌజన్‌కు ఇచ్చే గౌరవ వేతనం చెల్లించడం లేదని రంజాన్ మాసంలో మసీదుల మరమ్మత్తు కోసం విడుదల చేసే డబ్బును కూడా ఈ ప్రభుత్వం విడుదల చేయలేదని ఇదేనా మైనారిటీలకు మీరు ఇచ్చే గౌరవం అని ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఇమామ్ లకు మౌజన్ లకు ఒకటవ తేదీనే గౌరవ వేతనం అందేలా ఉండేదని కానీ ఈ ప్రభుత్వంలో గౌరవ వేతనం కోసం ఎదురుచూపులు చూసే పరిస్థితికి దిగజారిపోయిందని ఎన్నిసార్లు ప్రభుత్వానికి, మైనార్టీ మినిస్టర్ మరియు డిప్యూటీ సీఎం ఆయన అంజద్ భాషకు మొరపెట్టుకున్న ఇమామ్లకు మౌజంలకు ఇచ్చే గౌరవ వేతనం మీద, రంజాన్ మాసంలో మసీదుల మరమ్మతులకు ఇచ్చే డబ్బులు ఇవ్వలేకపోవడం ప్రభుత్వం మైనార్టీల మీద సవతి ప్రేమ చూపిస్తా ఉంది అనడానికి నిదర్శనం అన్నారు. మౌజన్‌లకు, ఇమామ్లకు మైనార్టీ కార్పొరేషన్‌లో చేసే ఉద్యోగులందరికీ కూడా జీతాలు చెల్లించుకుంటే వారు రంజాన్ పండుగను ఏ విధంగా సంతోషంగా జరుపుకుంటారని ప్రశ్నించారు. తక్షణమే వీరందరికీ జీతాలు చెల్లించాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తూ ఉన్నది. టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జింకా శీను, 44 డివిజన్ ఇంచార్జ్ ఖాజా పీర్, అఫ్జల్ పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రంజాన్ మాసం చివరి శుక్రవారం సంధర్భంగా ఆల్ ఆఫ్ యూ దివ్యాంగుల మరియు వయో వృద్ధుల సేవాసంఘం రాష్ట్ర కన్వీనర్ అఫ్జల్ మంచానికే పరిమితమైన దివ్యాంగుల ఇంటికి వెళ్లి రంజాన్ తోఫా, నిత్యావసర సరుకులను అందచేశారు. అనారోగ్యంతో ఇంటి నుంచి బయటికి రాని దీన స్థితిలో ఉన్న దివ్యాంగులకు రంజాన్ తోఫాతో పాటు నిత్యావసర సరుకులు అందచేయడం జరిగిందని అన్నారు. ప్రొద్దుటూరు పట్టణంలో ఉన్న దివ్యాంగులకు ఆహారం కొరకు, మందులు కొనడానికి ఆర్థికంగా డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న వారికి ఎల్లవేళలా సహాయం చేయడానికి ఆల్ ఆఫ్ యూ దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సేవాసొసైటీ కృషి చేస్తుందని తెలిపారు. అందరికి అల్లా ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు చలపతిరావు, వార్డు వాలంటరీ బావమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, ఎంపీ, వైకాపా నేతలకు కృతజ్ఞతలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తాను చేసిన గుర్తించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికు, ఎంపీ అవినాష్ రెడ్డికు, ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి గారికి నూతనంగా అటవిశాఖ డైరెక్టర్‌గా ఎంపికైన పట్టణానికి చెందిన సానపురెడ్డి ప్రతాప్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తనకు అటవిశాఖ డైరెక్టర్ పదవి దక్కడం ఆనందంగా ఉందని, ఈ పదవి వచ్చేందుకు తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్య వాదాలు తెలిపారు. శుక్రవారం ఉదయం పట్టణంలోని స్థానిక ఆర్ అండ్‌బీ అతిథి గృహం లో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డిని కలిసి ఘనంగా సన్మానిం చారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడు తూ పార్టీలో చేసిన సేవకు గుర్తింపు ఎప్పటికి వుంటుందన్నారు. సానపురెడ్డి ప్రతాప్‌రెడ్డి సేవలను గతంలో గుర్తించి గతంలో పార్టీ పదవులు కట్టబెట్టిందని అన్నారు. కష్టపడేవారిని ప్రతి ఒక్కరికి పార్టీ తప్పకుండా గుర్తిస్తుందనడానికి నిదర్శనం ప్రతాప్‌రెడ్డికి పదవి దక్కడమే అన్నారు.

బ్రహ్మంగారి ఆలయంలో హుండీలు లెక్కింపు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాముల ఆలయం నందు శుక్రవారం బ్రహ్మంగారి మఠం ఆలయం నందు భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీలను లెక్కిం చడంతో 16,79,990 రూపాయలు మూడు హుండీలు 50రోజు లు లెక్కించడం జరిగింది. బంగారం 4గ్రాము లు, వెండి 62గ్రాములు వచ్చినట్లుగా మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. ఈ హుండీలు దేవదాయ శాఖ జిల్లా అసిస్టెంట్ కమీషనర్, ఆలయం ఫిట్‌పర్సన్ శంకర్‌బాలాజి, నంద్యాల దేవస్థానం ఇన్స్‌పెక్టర్ రవికిరణ్‌తెడ్డి భక్తుల మధ్య హుండీలను లెక్కించారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : ప్రకృతి వ్యవసాయ ప్రణాళికలో భాగంగా లక్కిరెడ్డిపల్లి మండ లం లక్కిరెడ్డిపల్లె యూనిట్లో రెడ్డివారి పల్లె గ్రామంలోని రైతులు సంఘ సభ్యులు, గ్రామ రైతు భరోసా కేంద్ర వ్యవసాయ సభ్యులు, గ్రామ స్వయం సహాయక సంఘ మిత్రులను కలుపుకొని ర్యాలీ నిర్వహించి ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం చేస్తూ ప్రకృతి వ్యవసాయంలో పోయిన సంవత్సరం ఎన్ని ఎకరాలు చేశారు, ఈ సంవత్సరం ఎన్ని ఎకరాలు చేస్తారు అనే వివరాలు తీసుకుని తర్వాత సంఘ సభ్యులందరినీ ఒకచోట కూర్చుని పెట్టి విత్తన గుళికలు తయారు చేసి చూపించారు. దాని ఉపయోగాలు వాళ్లకు వివరించారు. అలాగే మీ పొలాలలో నవధాన్య పద్ధతిలో విత్తనాలు ఎర్రజల్లుకొని భూమిలో సారాన్ని పెంచుకొని పంటలకు పురుగులు తెగులు రాకుండా చూసు కోవాలని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమానికి మండలంలో పనిచేసే మండల ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ ఎస్.వెంకట రమణ, యూనిట్ ఇన్చార్జులు గంగిరెడ్డి, లక్ష్మీదేవి, నాగమణి, చంద్రమోహన్ రెడ్డి, షాహిర్ భాష, నాగార్జున, రాజేష్ ఆచారి, రైతులు పాల్గొన్నారు.

పాఠశాలలకు అగ్ని ప్రమాద నిరోధక సిలిండర్లు పంపిణీ

విశాలాంధ్ర-సిద్దవటం : మండలంలో నాడు-నేడు పథకం కింద మంజూరైన 16 స్కూళ్లకు అగ్ని ప్రమాద నిరోధక సిలిండర్లను శుక్రవారం పంపిణీ చేసినట్లు మండల విద్యా శాఖాధికారి శంకరయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు రాగి జావా సేవించేందుకుగాను గ్లాసులు పంపిణీ చేశామన్నారు. మండలంలోని 52 స్కూళ్ళల్లోని విద్యార్థికి ఒక గ్లాసు చొప్పున మొత్తం 3,580 గ్లాసులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కనుములోపల్లె, బాకరాపేట, కొమ్మనాయునిపల్లె, 11వ బెటాలియన్, సిద్దవటంలోని ఎగువపేట స్కూళ్ళు, అంగన్వాడి సెంటర్లను తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు.

అవినీతి అక్రమలపై చర్చించేందుకు నేను సిద్ధం నువ్వు సిద్ధమా

మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా



విశాలాంధ్ర -మదనపల్లి: అవినీతి అక్రమలపై చర్చించేందుకు నేను సిద్ధంగా ఉన్నానని మాజీ ఎమ్మెల్యే కూడా అందుకు సిద్ధం కావాలని ఎమ్మెల్యే నవాజ్ భాష సవాల్ విసిరారు. శుక్రవారం స్థానిక వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే షాజహాన్ భాషా తప్పుడు ఆరోపణ చేయడం రంజాన్ మాసంలో మానుకోవాలని అన్నారు. గతంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మదనపల్లికి వచ్చినప్పుడు ముస్లిం మైనార్టీలకు మసీదుకు ఐదు కోట్లు టిప్ సుల్తాన్ మైదానానికి ప్రహరీ గోడ కోసం రెండు కోట్లు కేటాయిస్తాను హామీ ఇవ్వడం జరిగింది అన్నారు. హామీ మేరకు ఎంపీ మిథున్ రెడ్డి రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నుండి రెండు కోట్ల నిధులు సిఎస్ ఆర్ నిధి నుండి కేటాయించడం జరిగిందన్నారు. తనపై చేసిన అవినీతి ఆరోపణలకు నేను చర్చించడానికి మసీదుకు రావాలని సవాల్ విసిరారు. గతంలో మీరు చేసిన అవినీతి అక్రమాలపై సీఐడీ కి ఇ స్తామని హెచ్చరించారు. టిప్పు మైదానంలో 100 షెడ్లు కూల్చినట్లు మీరుఆరోపించారని అన్నారు. అక్కడ పేదవారికి కాకుండా దళితుల కేటాయిం చడం జరిగిందని అందువల్ల వచ్చిందన్నారు. 2014లో రెండోసారి ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు 6000 ఓట్లు మాత్రమే గుర్తు చేశారు ఎంపీగా పోటీ చేసినప్పుడు మదనపల్లి నుండి 15 ఓట్లుమాత్రమే వచ్చాయని అన్నారు.

ఈసారి నీకు తెలుగుదేశం పార్టీలో టికెట్ వస్తే నీకు ఎన్ని ఓట్లు వస్తాయి నీ బురుగు బయటపడుతుందన్నారు. ..ఈ ఈ కార్యక్రమంలో రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ మా కార్పొరేషన్ నుండి సిఎస్ఆర్ నిధుల ద్వారా ప్రహరీ గోడకు కేటాయించడం జరిగిందన్నారు. టిప్పు సుల్తాన్ మైదానంలోకి రావద్దు అనడానికి ఎవరు అని ప్రశ్నించారు. తిప్పు మైదానంలో ప్రతి ముస్లింకు హక్కు ఉందని గుర్తు చేశారు. నీవు ఎమ్మెల్యేగా గెలిచి ముస్లిం మైనార్టీలకు ఏమీ చేయలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలి- డిప్యూటీసీఎం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి పేదవాడు ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్‌బి అంజాద్ భాష, నగర మేయర్ కే సురేష్‌బాబులు సంయుక్తంగా అన్నారు. శుక్రవారం స్థానిక 23 వ డివిజన్ పరిధి నాగరాజు పేట పరిధిలో స్థానిక కార్పొరేటర్ టి. విజయలక్ష్మి, డివిజన్ ఇంచార్జ్ టి. రవీంద్రారెడ్డి (ఐస్‌క్రీమ్ రవి) వారి ఆధ్వర్యంలో ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) పండుగను పురస్కరించుకొని రంజాన్ తోఫా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి, మేయర్‌ల చేతుల మీదుగా ముస్లిం మైనార్టీ పేద ప్రజలకు రంజాన్ తోఫాను అందించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మైనార్టీలకు పెద్దపీట వేయడం జరిగిందని పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని శనివారం మన భారతదేశం అంతట కూడా ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పండుగ జరుపుకోబోతున్న శుభ సందర్భంగా 23వ డివిజన్ కార్పొరేటరైన తుంగ విజయలక్ష్మి, వారి భర్త అయిన తుంగ రవీంద్రనాథ్ రెడ్డి డివిజన్ ఇంచార్జ్ వారి ఆధ్వర్యంలో 23 డివిజన్లో ఉన్న ముస్లిం సోదర సోదరీమణులందరికీ కూడా మరి నిత్యవసర వస్తువులు పంపిణీ కార్యక్రమం చేయడం సంతోషకరమన్నారు. అనంతరం నగరంలోని బిల్టప్ సమీపంలో గల ఈద్గాను ఏర్పాట్లను పరిశీలించారు. కడప మున్సిపల్ కార్పొరేషన్ మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో సిబ్బంది గత మూడు రోజులుగా ఈద్గాల ఏర్పాట్లపై నిమగ్నమై కష్టపడి పని చేస్తున్నారని ఉన్నారని వారందరికీ ముస్లిం మైనారిటీ సోదరీమణులందరి తరపున మున్సిపల్ కమిషనర్ కు, సిబ్బందికి అందరికీ కూడా మనస్ఫూర్తిగా అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేసు కుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమాలలో కార్పొరేటర్ షేక్ మొహమ్మద్ షఫీ, వైకాపా నాయకులు నారపరెడ్డి సుబ్బారెడ్డి, అహమ్మద్, నాయకురాలు టీవీ వెంకటసుబ్బమ్మ, మున్సిపల్ డి ఈ లు కరిముల్లా, అబిద్, ఏఈ దిల్షాద్ పాల్గొన్నారు.

ఐక్యతకు ప్రతీక రంజాన్: కాంగ్రెస్

విశాలాంధ్ర-పులివెందుల : హిందూ - ముస్లింల ఐక్యతకు ప్రతీక రంజాన్ అని కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పులివెందుల అసెంబ్లీ ఇన్‌చార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముస్లింలు రంజాన్ పండుగను పవిత్రంగా భావిస్తారన్నారు. సుమారు నెలరోజుల పాటు ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు పాటిం చడం రంజాన్ ప్రత్యేకత చాటుతుందన్నారు. నెలవంక కూడా కన్పిం చడంతో ముస్లింలు శనివారం రంజాన్ పండుగను జరుపు కోనున్నారు. ఈ నేపథ్యంలో వారందరూ సుఖసంతోషాల నడుమ రంజాన్ వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటూ ఉభయ తెలుగు రాష్ట్రాల ముస్లిం సోదరులకు ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక మున్సిపల్ కార్యాల యంలో శుక్రవారం ప్రభుత్వ సంక్షేమ పథకాలపై మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా స్పందన, రా సర్వే, జగనన్న నగరబాట, రహదారుల మరమ్మ తులు, క్లీన్ ఆంధ్రప్రదేశ్ తదితర పథకాలపై సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకునానరు. అలాగే వేసవి రావడంతో పట్టణ పరిధిలో ఎక్కడా నీటి సరపరాలో అంతరాయం లేకుండా చూడాలని సూచించారు. నీటి ఎద్దడి ప్రాంతాలను గుర్తించి యుద్ధప్రాతిపదిక చర్యలు చేపట్టేందుకు సిద్దంగా ఉండాలని తెలియజేశారు. కార్యక్రమంలో టౌన్‌ప్లానింగ్ అధికారి అజయ్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టరు మురళీధర్, శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

రోడ్డు పనుల పరిశీలన

విశాలాంధ్ర-పులివెందుల : పులివెందుల పట్టణంలో సబ్ రిజిస్ట్రార్ సమీపంలోని నిర్మాణదశలో ఉన్న రహదారి, నీటి సరఫరా పైపులైను పనులు అలాగే ప్రధాన రహదారి, కాల్వ పనులను శుక్రవారం మున్సిపల్: చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డిలు పరిశీలించారు. రవాణాకు ఇబ్బంది లేకుండా నిర్మాణదశలో ఉన్న పనులను మరింత వేగవంతం చేయాలని వారు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డి, గుత్తేదారులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యంపై కేసు నమోదు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని మాలేపాడు గ్రామానికి చెందిన ఆకనూరు పుల్లారెడ్డి(27) అనే ఆటోడ్రైవర్ ఈ నెల 18వ తేదీ మధ్యాహ్నం నుండి కనిపించడం లేదని అతడి భార్య నాగదివ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు కలమల్ల ఎస్ఐ శివప్రసాద్ తెలిపారు. 18వ తేదీ మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఇంటి నుండి ఎవరికీ చెప్పకుండా అదృశ్యం అయినట్లు భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

జాతీయ బీసీ సంఘంగా బీసీ సమాఖ్య

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పట్టణంలో బీసీ సమాఖ్య 2010 సంవత్సరంలో స్థాపించబడింది. ప్రస్తుతం జాతీయ బీసీ సంక్షేమసంఘంతో అనుబంధ సంఘంగాకొనసాగడానికి ప్రొద్దుటూరు బీసీ సమైక్య ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించింది. ఈ మేరకు జాతీయ బీసీ సంక్షేమసంఘంకు ప్రతిపాదనను పంపింది. ఈ ప్రతిపాదన గౌరవార్థం జాతీయ బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళరావు బీసీ సమైక్యను అనుబంధ సంఘంగా కొనసాగించడానికి ఆమోదం తెలిపారు. ఈ మేరకు ఆ సంఘంలో బీసీ సమైక్య నుండి రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి పదవులను కేటాయించారు. వారిలో ప్రొద్దుటూరు బీసీ సమైక్య ప్రధాన కార్యదర్శి బివి రాజును రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, కశాధికారిగా కొనసాగుతున్న కృష్ణ యాదవ్‌ను రాష్ట్ర కార్యదర్శిగా, బీసీ సమైక్యలోని జింకా రాజశేఖర్‌ను జిల్లా ఉపాధ్యక్షులుగా, కాలే దేవానందంను జిల్లా ఉపాధ్యక్షులుగా, ఉట్టి తిరుపతయ్యను జిల్లా ఉపాధ్యక్షులుగా, కత్తి విజయ కుమార్‌ను జిల్లా కార్యదర్శిగా, మోరుగుడి చంద్రబాబును జిల్లా సంయుక్త కార్యదర్శిగా ఎన్నుకొని ఈ మేరకు నియామక పత్రాలను అందచేశారు. ఈ సంఘంలో అనుబంధంగా కొనసాగుతూ ఇప్పటి నుంచి జాతీయ బీసీ సంక్షేమసంఘం అనుబంధ కార్యక్రమాలను ప్రొద్దుటూరులో నేడు తీర్మానించారు. ఈ సమావేశంకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గురుమూర్తి హాజరైఅయ్యారు.

వైసీపీ రైతుల ప్రభుత్వం కాదు..రాబందుల ప్రభుత్వం
పసుపు పంటకు కనీస మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలి
కడప మార్కెట్ యార్డ్ పరిశీలనలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న జగన్ మోహన్ రెడ్డి రైతుల ప్రయోజనాలు నెరవేర్చటంలో ఘోరంగా విఫలమయ్యారని, రాబందు లాంటి దళారి వ్యవస్థ వల్ల రైతులు నిలువునా నష్టపోతున్నారని, పంటల కొనుగోలు క్యాలెండర్ అమలు కావడం లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎంవి సుబ్బారెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. శుక్రవారం స్థానిక కడప మార్కెట్ యార్డులో పసుపు పంటను పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో పసుపు పండించే 5వ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్లో ప్రభుత్వ లెక్కల ప్రకారం 43,683 ఎకరాలలో రైతులు పసుపు సాగు చేశారన్నారు. పసుపు సాగుకు విత్తనం ఎరువులు పురుగుమందులు సేద్యపు ఖర్చులు ఎకరాకు కనీసం 1,20,000 లక్షలు అవుతుందన్నారు. ప్రకృతి అనుకూల పరిస్థితుల నేపథ్యంలో దిగుబడి తగ్గడం వల్ల ఎకరాకు 30-40 క్వింటాళ్లు మాత్రమే వస్తుందన్నారు. ప్రభుత్వం కనీస మద్దతు ధర రు.6850 ప్రకటించి సకాలంలో పంట కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు బయట మార్కెట్ ను ఆశ్రయిస్తే క్వింటా 4000 - 5000 మధ్యలో కొనుగోలు చేస్తూ, రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కడప మార్కెట్ యార్డులో 2.5 శాతం కమిషన్ వసూలు చేయడం వల్ల రైతులు దుగ్గిరాల మార్కెట్ కు పోతున్నారని అన్నారు. రైతు పెట్టిన పెట్టుబడులు రాక, ప్రతి ఏటా అప్పుల భారం పెరిగిపోయి చేసిన అప్పులు తీర్చలేక అవమాన భారంతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం జగన్ రైతు ప్రభుత్వం అని చెబుతున్నప్పటికీ తాను ప్రకటించిన పంటల కొనుగోలు క్యాలెండర్ ప్రకారం పసుపు పంట కొనుగోలుకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసి రైతు భరోసా కేంద్రాల ద్వారా పంట సేకరణ జరిగిందాల్సింది అన్నారు. ప్రతి ఏటా పంట నాణ్యత ప్రమాణాల పేరుతో ఇబ్బంది పెట్టడం వల్ల అనివార్యంగా రైతులు దళారులను ఆశ్రయిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ధరల ప్రకారం క్వింటా పసుపు ధర రూ.15000 లతో కొనుగోలు చేయడమే కాకుండా, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు 90 శాతం రాయితీతో రైతులకు రైతు భరోసా కేంద్రాల ద్వారా అందించాలని, ఏటా పంట సాగుకు ముందు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం వ్యవసాయ రుణాలు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పసుపు పంటకు బోర్డు పాటు చేసి కనీస మద్దతు ధరల జాబితాలో చేర్చాలని వారి డిమాండ్ చేశారు. పసుపు రైతులను ఆదుకోకపోతే ఆందోళన తప్పదని వారు హెచ్చరించారు.

మార్కెట్ యార్డులో మౌలిక సదుపాయాల కొరత: కడప వ్యవసాయ మార్కెట్ యార్డులో మౌలిక సదుపాయాలైన త్రాగునీరు, వసతి రైతులకు కల్పించడంలో కార్యదర్శి నిర్లక్ష్యం తీవ్రంగా ఉన్నదన్నారు. రెండు రోజులైనా నీటి సరఫరా లేక ఇటు రైతులు అటు హమాలీలు కాళ్లు చేతులు కడుక్కోవడానికి కూడా నీళ్ల లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు, సంవత్సరాలు అవుతున్న నీటి శుద్ధి కేంద్రం పునరుద్ధరణకు నోచుకోక మూలన పడ్డది అన్నారు, విశ్రాంతి భవనం శాశ్వతంగా మూత వేయడం వల్ల రైతులు పంట పైన, మూటల పైన యార్డు బయట సేదతీరుతున్నారన్నారు. కనీసం మలమూత్రాల విసర్జన కోసం బాత్రూం లు కూడా లేకపోవడాన్ని తీవ్రంగా విమర్శించారు. ఈ సమస్యలను అక్కడే ఉన్న మార్కెట్ కమిటీ కార్యదర్శి బాల వెంకటరెడ్డి, డైరెక్టర్ బంగారు నాగయ్య దృష్టికి తీసుకుపోగా సమస్యలను త్వరగా పరిష్కరించి రైతులకు హమాలీలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ గంగా సురేష్, ఏఐఎస్ఎఫ్ వలరాజు, ఏపీ రైతు సంఘం మనోహర్ రెడ్డి, బాల చంద్రయ్య, జయన్న, మైనుద్దీన్, నాగార్జున, చంద్రశేఖర్ రెడ్డి, నాగ ముని, వెంకటేశ్వర్లు, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

నిర్దేశిత యాప్ నందు వివరాలు తప్పనిసరి

విశాలాంధ్ర - వల్లూరు : పాఠశాలలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు అమలు తీరును సామాజిక తనిఖీ ద్వారా నిర్దేశత యాప్ నందు వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని జిల్లా సమగ్ర శిక్ష పతక అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల నందు నిర్వహించిన సామాజిక తనిఖీ శిక్షణ కార్యక్రమాని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో అమలవుతున్న విద్యాసంస్కరణ లను విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించా లన్నారు. విద్య విషయాక అంశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల అవగాహన భాగస్వామ్యం వరకు సంబంధించిన సామాజిక తనకి ప్రశ్నాపత్రంలో మొత్తం ఆరు ప్రధాన అంశాలు 42 ఉపాంశాలు ,107 ప్రశ్నలు ఈ యాప్ నందు ఎలా పూర్తి చేయాలో పిపిటి ద్వారా ఉపాధ్యాయులకు అవగాహన కల్పించడం జరిగింది. జగనన్న విద్యా కానుక గోరుముద్ద బాలిక సంరక్షణ తదితర విషయాల్లో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి విద్యావ్యవస్థ మెరుగుదలకు వారిని భాగస్వాములను చేయాలని కోరారు సమగ్ర శిక్ష సీఎంవో మిట్ట కేశవరెడ్డి మాట్లాడుతూ ఈనెల 29 లోపల గ్రామస్థాయిలో సామాజిక తనకి పూర్తవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు లిల్లెమ్మ , జాఫర్ సాదిక్, రిసోర్స్ పర్సన్లు సురేష్, రవి, కిరణ్ ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేంపల్లెలో చిల్లర దొంగల హల్‌చల్

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాలల్లో చిల్లర దొంగలు హల్‌చల్ సృష్టిస్తున్నారు. రాత్రి వేళ వివిధ ప్రాంతా లకు వెళ్లడం ఆయా ప్రాంతాలల్లో భయా నక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. దీంతో ఆయా ప్రాంత ప్రజలు భయాందోళనలతో చిగురుటాకులో గజగజ వణుకుతున్నారు. తాజాగా పిరమిడ్ నగర్, చైతన్య పాఠశాల ఏరియాలల్లో గురువారం రాత్రి బైకుల నుంచి పెట్రోలును దొంగలించారు. తెల్లవారి చూస్తే బైకులో పెట్రోల్ ఖాళీ అవడం చూసి ఇదంత చిల్లర దొంగల పని అంటూ బైకు యజమానులు వాపోతున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే మున్ముందు పంచాయతీ పరిధిలో మరింత భయోత్పాతాన్ని సృష్టించేందుకు దొంగలు పక్కా ప్రణాళిక రచించినట్లు తెలుస్తోంది. నిన్నగాక మొన్న బైకులు, వాహనాలను తగులబెట్టిన సంఘటనలను మరువక ముందే చిల్లర దొంగల బీభత్సం ఆయా ప్రాంతాల ప్రజలకు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. ఇంత జరుగుతున్నా పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోలేదన్న ప్రశ్నకు అధికారులే సమాధానం చెప్పాల్సి ఉంది. వేంపల్లె పెద్ద పంచాయతీ కావడంతో అవసరమైన పోలీస్ సిబ్బందిని, అధికారులను ప్రభుత్వం నియమించింది. వీరందరూ ఏమిచేస్తున్నట్లు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చిల్లర దొంగల ఎవరి హస్తం ఉందన్నది చర్చనీయాంశమైంది. ముఖ్యమంత్రి జగన్ సొంత నియోజకవర్గంలోనే ఇలా చిల్లర దొండలు హద్దుమీరి ప్రవర్తిస్తున్నా పోలీసు అధికారులు మిన్నుకుండిపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. వేసవి అయినప్పటికీ దొంగల దెబ్బకు చాలా ప్రాంతాలల్లో ప్రజలు ఇంటిలోనే నిద్రించాల్సి వస్తోంది. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి చిల్లర దొంగల బీభత్సాని అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ దిశగా జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ ప్రచార బేరి

విశాలాంధ్ర-అట్లూరు : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు ఎండగడుతూ సిపిఐ జాతీయ సమితి దేశవ్యాప్తంగా ప్రచార బేరి నిర్వహిస్తున్న తరుణంలో శుక్రవారం సిపిఐ అట్లూరు మండల సమితి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేయడంతో పాటు నల్లగొండ గారి పల్లె పక్కన జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించి అక్కడ కూలీలకు కేంద్ర ప్రభుత్వ విధానాలను వివరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, ఏరియా కార్యవర్గ సభ్యులు పీవీ రమణ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. ప్రతి వ్యక్తి గొంతు ఎత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయవలసిన సమయం ఆసన్నమైన దన్నారు. కళ్ళ ముందరే రాయలసీమకు ఇంత అన్యాయం జరుగుతున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి మన ప్రాంత వాసి అయినప్పటికీ ఎగుబద్ర ప్రాజెక్టు గురించి ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం సరికాదన్నారు. బిజెపి ప్రమాదాన్ని ప్రతి ఒక్కరు గమనించి రాబోవు ఎన్నికలలో గుణపాఠం చెప్పాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నిత్యపూజ, ఏరియా కార్యవర్గ సభ్యులు జివిల్ నరసింహ, నాగేష్, అట్లూరు రైతు సంఘం మండల కార్యదర్శి రఘునాథ రెడ్డి పాల్గొన్నారు.

ఆర్‌బికెలను తనిఖీ చేసిన నాగార్జునరెడ్డి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : మండలంలోని సంచర్ల, అక్కలరెడ్డి పల్లె, కొత్రపాటిపల్లె, కవలకుంట్ల, తిమ్మారెడ్డిపల్లె, టేకురుపేట, చిన్నఎరసాల రాజా సాహెబ్ పేట, దమ్మనపల్లె 9 గ్రామ సచివాలయాలను, రైతు భరోసా కేంద్రాలను, విలేజ్ క్లినిక్లను పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారని ప్రజలకు సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని ఆయన సూచించారు. సచివాలయాలకు వచ్చినటువంటి ప్రజలను సచివాలయ వ్యవస్థ ఏ విధంగా ఉందని అడిగి తెలుసుకున్నారు.

యర్రగుంట్ల శ్రేణులతో 'భూపేష్' భేటీ
పలువురికి పరామర్శ- సహకారానికై కొందరితో మంతనాలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జమ్మల మడుగు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి శుక్రవారం స్థానిక పురపాలికలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ కార్యాలయంలో శ్రేణులతో సమావేశం కావడంతో పాటు అనారోగ్య కారణాలతో వైద్య చికిత్సల అనంతరం ఇళ్ల వద్ద విశ్రాంతి తీసుకుంటున్న పలువురిని పరామర్శించడం, మరికొందరితో రాజకీయ మంతనాలు జరుపుతూ బిజీగా గడిపారు. తొలుత ఆయన వేంపల్లె రోడ్డులో నివాసం ఉంటున్న పార్టీకి చెందిన తాళ్లమాపురం అంకాల్‌రెడ్డిని పరామర్శించి కాలికి జరిగిన శస్త్రచికిత్సపై ఆరా తీశారు. వైద్యుల సలహా మేరకు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనంతరం భూపేష్ పార్టీ కార్యాలయం చేరుకొని శ్రేణులతో చర్చించారు. లోకేష్ యువగళం పాదయాత్ర, చంద్రబాబు పర్యటనల సత్ఫలితాలపై శ్రేణులకు వివరించారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని ఎర్రగుంట్ల పట్టణంలో కొనసాగించేందుకు అవసరమైన కార్యాచరణపై సుదీర్ఘంగా మాట్లాడారు. వార్డులతో ప్రమేయం లేకుండా ప్రతి గడప వద్దకు వెళ్లేలా కార్యక్రమం కొనసాగించాలని భూపేష్ శ్రేణులకు సూచించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి జరగబోవు ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు కంకణబద్ధులై ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. తదనంతరం పట్టణానికి చెందిన రాజకీయ ప్రముఖుల ఇళ్ల వద్దకు వెళ్లి వారితో చర్చించారు. జరగనున్న ఎన్నికల్లో తనకు భాసటగా నిలవాలని కోరారు. ఇందుకు వారు సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో చిలమ కూరు ఎంపీటీసీ నవీన్ కుమార్‌తో పాటు ఎలకల బయపురెడ్డి, పసుపుల రమేష్‌రెడ్డి, సుంకర నాగేశ్వరరావు, సంజీవరెడ్డి, చాంద్‌భాష, పవన్‌కుమార్‌రెడ్డి, వరపుత్రుడు, దాసరి ప్రతాప్‌రెడ్డి, డీజే, శివశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

దాతల సహకారం ఎంతో అభినందనీయమం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : రంజాన్ పండుగ సందర్భంగా పేద ముస్లిం కుటుంబాలకు బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహిం చారు. శుక్రవారం కడప పట్టణంలోనీ ఏస్ఎస్ఏ కార్యాలయం వద్ద దాతలు జమాల్, రామేశ్వరం చెన్నయ్య, సుభాన్, ప్రవీణ్, శ్రీధర్‌ల సహకారంతో రంజాన్ పండగ పర్వదినము సందర్భముగా ఒక్కో కుటుంబానికి 25 కేజీల బియ్యం బస్తాలను జిల్లా సమగ్ర శిక్ష పథక అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అలాగే స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి, సమాజంలోని పేదల పట్ల శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ సందర్భంగా దాతలు ముందుకు వచ్చి పేదలకు బియ్యం పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. అదేవిధంగా మరింత మంది దాతలు ముందుకు వచ్చి సమాజసేవ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్టీ కోఆర్డినేటర్ మిట్టా కేశవ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు కందనూర్ వెంకట సుబ్బారెడ్డి, ఏఎస్ఓ ఇలియాస్ ఖాన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ సమతుల్యతకు అడవుల సంరక్షణ ఆవశ్యకం

విశాలాంధ్ర-వేంపల్లె: పర్యావరణ సమతుల్యతకు అడవుల సంరక్షణ ఎంతో ఆవశ్యకమని డిప్యూటీ ఫారెస్టు రేంజర్ గురప్ప అన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారంగా వేంపల్లి అటవీ సంరక్షణ శాఖ వారు ,స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్తంగా నిర్వహించిన "అడవుల సంరక్షణ -మానవుల బాధ్యత " అంశము మీద ఇడుపులపాయలోని నెమళ్ల పార్క్ నందు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గురప్ప అడవుల సంరక్షణ ద్వారా పర్యావరణ సమతుల్యత ఎలా లభిస్తుం దో వివరించారు .పక్షుల, జంతువుల సంరక్షణ ద్వారా పర్యావ రణం ఏ విధంగా కాపాడవచ్చు అన్న అంశంపై క్లుప్తంగా వివరిం చారు. మొక్కలు ,మరియు వన్యప్రాణుల సంరక్షణ లో యువత పాత్ర ఎంతో ఉన్నదని వివరించారు .ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ అడవుల విస్తీర్ణం పెంచుటలో జంతువులు,పక్షుల సంరక్షణలో విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ,గ్రామస్తులకు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు .

మతోన్మాద బిజెపిని సాగనంపుదాం: సిపిఐ

విశాలాంధ్ర-పులివెందుల: ప్రజా వ్యతిరేక బిజెపిని సాగనంపుదామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ సుబ్రమణ్యం పిలుపునిచ్చారు. పులివెందుల పట్టణంలో శుక్రవారం ఆయన మోడీ హటావో దేశ్ కి బచావో అనే నిదాంతంతో సిపిఐ సిపిఎం ప్రచార బేరి పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాం గానికి బదులుగా. మనుధర్మ శాస్త్రా న్ని అమలు చేయాలని ప్రయత్నం చేస్తూ. భారతదేశ సంపదను దోపిడీదారుల కట్టబెట్టే బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ కు మోడి ప్రభు త్వము చాలా అన్యాయము చేసిందన్నారు. ఈనెల 30వతారీఖు వరకు జరిగే అంధోళన కార్యక్రమములో ప్రజలందరు పాల్గోని కేంద్ర రాష్ట్రప్రభుత్వాలపైఒత్తిడి తీసుకురావడానికి కదలి రావాలని పిలుపునిచ్చారు .కార్యక్రమంలో సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాముల , ఏరియా సహాయ కార్యదర్శి బ్రహ్మం, సిపిఐ వేంపల్లి మండల కార్యదర్శి భాష, సిపిఐ తొండూరు మండల కార్యదర్శి మురళి, జకరయ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు బాబు, పాల్గొన్నారు.

కృత్రిమ లేగదూడల ప్రదర్శన

విశాలాంధ్ర-కొండాపురం: మండలంలోని ఏటూరు గ్రామంలో శుక్రవారం కృత్రిమ గర్భం ద్వారా జన్మించిన లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా.శారద పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ పాడి రైతులకు పశువుల సంరక్షణ, వ్యాధి నివారణ చర్యల గురించి సూచనలు, సలహాలు అందచేశారు. అదేవిధంగా లేగ దూడల సంరక్షణ, నట్టల నివారణ మందులు, టీకాల ప్రాముఖ్యత గురించి వివరించారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో కృత్రిమ గర్భధారణ లేగ దూడల పుట్టుకకు అవసరమైన వీర్యంను రాయితీ లో అందించడం జరుగుతుందని వివరించారు. అనంతరం లేగ దూడల యజమానులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో డి.ఎల్.డి.ఎ డిప్యూటీ డైరెక్టర్ డా.రమేష్, నేతాజి, చిరంజీవి, శివరామిరెడ్డి, కొండాపురం పశు వైద్యాధికారి రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

బ్రహ్మంగారి శోభయాత్ర

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: జనం చెంతకు జేజి నాయన కార్యక్రమంలో భాగంగా బ్రహ్మంగారి మఠం మండల కేంద్ర పరిధిలోని నర్సన్నపల్లె ప్రభుత్వ హాస్పిటల్ సమీపంలో జింకా నగర్, రవీంద్ర నగర్ గ్రామానికి వచ్చిన శ్రీ గోవిందమాంబ వీరబ్రహ్మేంద్రుల రథయాత్రకు గ్రామవాసులు దారంతా పూలు జల్లి ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా మహిళల కోలాటం అబ్బురపరిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన అచలానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీ విరజానంద స్వామి, శ్రీ ఈశ్వరీదేవి మఠాధిపతి శ్రీ వీరశివకుమార్ స్వామి హాజరయ్యారు. అచలానంద స్వామివారి శిశుబృంతం బ్రహ్మంగారి మాల ధరించిన స్వాములతో ప్రజలు, విశ్రాంత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా



ప్రతి లేఔట్‌లో కనీస వసతులు కల్పించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జగనన్న లేఔట్ కాలనీలలో అన్ని శాఖలు సమన్వయంగా పనిచేసి మౌలిక వసతులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నుంచి జగనన్న హౌసింగ్ లేఔట్ కాలనీలలో గృహ నిర్మాణాల ప్రగతిపై... హౌసింగ్, విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్, డ్వామా, ఎంపీడీఓలు, మండల ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి.. గృహ నిర్మాణాల పూర్తికి చేపట్టాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఇటీవల తాను కొన్ని హౌసింగ్ లేఅవుట్లను స్వయంగా సందర్శించినప్పుడు తన దృష్టికి కొన్ని సమస్యలు వచ్చాయన్నారు. ఇందులో ముఖ్యంగా ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం కొరవడినట్లు తెలుస్తోందన్నారు. పేదవారికి ఒక గూడు కల్పించాలనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న లేఅవుట్ కాలనీలలో వందశాతం మౌలిక వసతులు కల్పించడం అధికారుల బాధ్యత అన్నారు. ఇటీవల తాను సందర్శించిన కురబలకోట మండలం బ్రాహ్మణ వడ్డేపల్లి, కంటేవారిపల్లి లేఔట్లలో విద్యుత్ స్తంభాలు ఆరడుగుల లోతు పాతాల్సి ఉండగా, మూడు అడుగులలో మాత్రమే నాటడం జరిగిందని, కనెక్షన్ ఇచ్చిన తర్వాత పోల్ పడిపోతే ఇబ్బందులు ఏర్పడతాయన్నారు. పోల్స్ నాటేటప్పుడు ఖచ్చితంగా మార్గదర్శకాలు పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. నరేగా పనులను లక్ష్యం మేరకు పూర్తి చేయాలని డ్వామా పీడిని ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖకు సంబంధించి హౌసింగ్ ఈఈ, డీఈ, ఏఈలు ముఖ్యంగా రెండు మూడు అంశాలపై దృష్టి పెట్టాలన్నారు. తుది దశలో ఉన్న ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. లక్ష్యసాధనలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో హౌసింగ్, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్, పంచాయతీరాజ్, డ్వామా తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పర్యాటక అభివృద్ధికి చర్యలు తీసుకోండి

గెస్ట్ హౌస్ మరియు కాటేజ్ లు ఏర్పాటుకు స్థల పరిశీలన- వెలిగల్లు ప్రాజెక్టు పార్క్ సందర్శించి సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్

విశాలాంధ్ర-గాలివీడు: వెలిగల్లు ప్రాజెక్టు వద్ద ఆహ్లాదకరమైన వాతావరణం ఉందని, ఇక్కడ పర్యాటక అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ గిరీషా పిఎస్ ఆదేశించారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా, గాలివీడు మండలంలోని వెలిగల్లు ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ సందర్శించి ప్రాజెక్టు సామర్థ్యం,ఎంత వాటర్ నిల్వ ఉంది, చెరువులకు ఎన్ని క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు,రాయచోటి మున్సిపాలిటీకి ఎంత వాటర్ డ్రా చేస్తున్నారు వంటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అందులో భాగంగా ప్రాజెక్టులో నీటి సామర్థ్యం పరిశీలించి, బోటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.వెలిగల్లు ప్రాజెక్టు వద్ద టూరిజంను ఏ విధంగా అభివృద్ధి చేయవచ్చు వంటి వాటిని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ప్రాజెక్టు పై భాగంలో ఉన్న కొండపై గెస్ట్ హౌస్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు.పై భాగంలో గెస్ట్ హౌస్ ఏర్పాటు చేస్తే ప్రాజెక్టు వ్యూ, స్పిల్ వే, రివర్ మొత్తం బాగా కనబడుతుందని, ఇక్కడ మంచి వాతావరణం ఉందన్నారు.టూరిజం శాఖ ప్రాజెక్టు వద్ద అడ్వెంచర్ స్పోర్ట్స్ వంటి అభివృద్ధి పనులు తదితర వాటిపై ఆ శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.గెస్ట్ హౌస్ సమీపంలోనే ఐదు నుంచి పది కాటేజీలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అందులో భాగంగా ప్రాజెక్టు వద్ద పార్కును కలెక్టర్ సందర్శించి పార్క్ చాలా బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. పార్కులోనే మంచి స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాజెక్టు వద్ద ఎలాంటి అభివృద్ధి చేస్తే బాగుంటుందో వాటికి సంబంధించి ప్రణాళికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.

వ్యర్థాలు వేయకుండా చర్యలు : కుషావతి నదిలో చెత్తను వేస్తున్నారని,చెత్తను వేయకుండా చూడాలని, చెత్త వేస్తే రూ.10 వేలు జరిమాన వేయడం జరుగుతుందని బోర్డు పెట్టాలని పంచాయతీ కార్యదర్శి సురేష్ కుమార్ ను కలెక్టర్ ఆదేశించారు.నదిని చెత్తతో కలుషితం చేయకుండా చూడాలన్నారు.చెత్త వేసేందుకు డంపింగ్ యార్డ్ కు 5 ఎకరాలు స్థల కేటాయింపు చేయాలని తహసీల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు.

ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో పూజలు: ప్రాజెక్టు వద్ద గండిమడుగులో వెలిసిన ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో కలెక్టర్ స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. దేవస్థానానికి చేరుకునేందుకు భక్తుల సౌకర్యార్థం సీసీ రోడ్డు ఏర్పాటుకు ఎస్టిమేట్ వేయాలని పంచాయతీరాజ్ ఏఈని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ జిల్లా అధికారి కృష్ణమూర్తి, జిల్లా పర్యాటక శాఖ అధికారి నాగభూషణం,ఇరిగేషన్ శాఖ ఈఈ వెంకటరామయ్య, డిఈఈలు వెంకటేశ్వరరావు, జనార్దన్, తహసీల్దార్ దైవాదీనం,ఎంపీడీఓ శేఖర్ నాయక్,స్థానిక ప్రజా ప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.

శరవేగంగా సిసి రోడ్ల పనులు

విశాలాంధ్ర - రామాపురం : మండలంలోని కల్పనా చెరువు గ్రామం. గాలం గుండ్లపల్లెలో సిమెంట్ రోడ్లు పనులు చురుకుగా సాగుతున్నాయని స్థానిక ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి గ్రామంలో పర్యటించినప్పుడు సిమెంట్ రోడ్డు కావాలని ఆ గ్రామ ప్రజలు కోరగాస్పందించిన ఎమ్మెల్యే సిమెంట్ రోడ్డు వేసేందుకు ముందుకు వచ్చారు పనులు వేగవంతం నాణ్యతగా చేయాలంటూ ఆ గ్రామ సర్పంచ్ వెంకటరామిరెడ్డి మండల వైస్ ఎంపీపీ బాబులకు సూచించారు. ఎన్నో సంవత్సరాలుగా ఈ ఊరికి రోడ్లు లేక ఇబ్బందులు పడ్డామని ఈరోజుతో తీరాయని ఆ గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ సందర్భంగా అన్నదానం

విశాలాంధ్ర-చిట్వేలి : అన్నమయ్య జిల్లా మానవతా స్వచ్ఛంద సంస్థ చిట్వేల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలతో గట్టుమీద పల్లి గ్రామస్తులు షేక్ రఫీ బ్రదర్స్, (బైక్ మెకానిక్ లు) రియాజ్ భాష, బురందిన్, తదితరులు పేదలకు పారిశుద్ధ కార్మికులకు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కుంభగిరి మునిరావు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు నిత్యావసరాలు అందజేత

విశాలాంధ్ర-పీలేరు:- పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా సరోజినీ వీధి మసీదులో దారుస్సలాం అహలే హదీస్ వెల్ఫేర్ ట్రస్ట్ హుస్సేన్ ఆధ్వర్యంలో ముస్లిం మహిళలకు నిత్యావసర వస్తువులు అందజేశారు. బియ్యం, వంటనూనె, గోధుమ పిండి నెయ్యి చక్కెర లాంటి నిత్యా వసర వస్తువులఫిత్రా, జకాత్ ల పేరుతో కిట్ ను సుమారు 50మంది మహిళలకు అందజేశారు. వారు మాట్లాడుతూ ముస్లింల పవిత్ర మాసం రంజాన్ పర్వదినం ఇంటిల్లిపాది అందరూ ఐక్యముత్యం తో సుఖ సంతోషాలతో ఈదుల్ ఫితర్ పండుగ జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అమీర్, బోదేషా,జహంగీర్, కరిముల్లా, షాహీద్, ఆఫ్రోజ్ లు పాల్గొన్నారు.

మసీదుకు విరాళాలు

విశాలాంధ్ర- నిమ్మనపల్లె: అబ్బుహనీఫ మసీదుకి ముత్తవల్లి అయిన మోహిస్పీర్ 'ఖాసింఖాన్ ధన్యసాబ్ 'షాబాజ్ ఖాన్ 'ఆఫ్రోజ్' వీరికి జనసేన పార్టీ రాయలసీమ కో- కన్వీనర్ గంగారపు రామదాసుచౌదరి పదివేల రూపాయలు, మసీదు అభివృద్ధికి ఇవ్వడము జరిగినది. ..ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం, చేనేత ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర,మదనపల్లె రూరల్ అధ్యక్షుడు గ్రానైట్ బాబు, నిమ్మనపల్లె మండల అధ్యక్షుడు ప్రదీప్ సింగ్, యువ మైనార్టీ నాయకుడు ఆఫ్రోజ్, ఐటీ విభాగం జగదీశ్' లక్ష్మినారాయణ మరియు 'కుమార్ తదితరులు జనసేన పార్టీ తరపున పాల్గొన్నారు.

ఘనంగా రామ్ సునీల్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - సుండుపల్లి : మండల కేంద్రంలోని వీరభద్ర డిగ్రీ కళాశాలలో విద్యావేత్త, విద్య ప్రదాత, జిల్లాలో విద్యాసంస్థలు నెలకొల్పిన మహనీయుడు రామ్ సునీల్ రెడ్డి జన్మదిన వేడుకలను వీరభద్ర డిగ్రీ కళాశాల ఇంచార్జ్ బాబురెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపక బృందం మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి మండలంలో, మారుమూల ప్రాంతాలలో, పేద విద్యార్థుల చదువు కోసం కళాశాలను స్థాపించడం జరిగిందని అలాంటి గొప్ప వ్యక్తి జన్మదిన వేడుకలను విద్యార్థినీ, విద్యార్థుల మధ్య జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ త్రివేణి, భగీరథ రెడ్డి, కల్పన, అపర్ణ, వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర -రామసముద్రం: మహిళా సాధికారతే వైకాపా ప్రభుత్వ లక్ష్యమని రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి మదనపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ నవాజ్ భాషలు పేర్కొన్నారు శుక్రవారం రామసముద్రం జూనియర్ కళాశాలలో ఆసరా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ మిథున్ రెడ్డి ఎమ్మెల్యే నవాజ్ భాషలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను ఎన్ని ఆర్థిక ఇబ్బందులు వచ్చిన నెరవేరుస్తున్నారని కొనియాడారు. సంక్షేమ పథకాలు నిరంతరం ఒక ప్రక్రియ లాగా లబ్ధిదారులకు అందిస్తున్న ఘనత ఒక్క వైకాపా ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ కుశకుమారి జడ్పిటిసి రామచంద్ర రెడ్డి సింగల్ విండో అధ్యక్షుడు కేశవరెడ్డి వైస్ ఎంపీపీలు వెంకటరమణారెడ్డి గంగాధర్ నాయుడు కన్వీనర్ భాస్కర్ గౌడ్ మాజీ సింగల్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి దొడ్డిపల్లి ఆనంద గెవన్న, నందకుమార్ రెడ్డి శివ నారాయణస్వామి కృష్ణప్పతదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టిఎస్ఓ ఒలంపియాడ్ పరీక్షల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-పీలేరు: ఈ ఏడాది ఫిబ్రవరి మాసంలో తిరుపతిలో జరిగిన జాతీయస్థాయి ఐఎన్ టిఎస్ఓ ఒలంపియాడ్ పరీక్షలలో పీలేరు శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. శుక్రవారం శ్రీ చైతన్య పాఠశాల నందు విద్యార్థులకు అభినందనసభను పాఠశాల ఏజీఎం శ్రీనివాసులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమన్ గౌడులు ఏర్పాటు చేశారు. ఈ అభినందన సభకు స్థానిక పీలేరు అర్బన్ సీఐ మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మోహన్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల పట్ల గౌరవ మర్యాదలతో విద్యార్థులు మెలగాలని సెల్ ఫోన్లు మితంగా వాడాలని ముఖ్యంగా చదువు పట్ల శ్రద్ధ వహించాలని ఉద్బోధించారు. ఈ క్రమంలో శ్రీ చైతన్య పాఠశాలలోని విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమన్ గౌడ్ అధ్యక్షతన ప్రతి ఏడాది ర్యాంకుల పంట సాధిస్తున్నదని ఆయన కొనియాడారు. ఇందులో 100 మందికి గోల్డ్ మెడల్స్, ప్రోత్సాహబహుమతులు 135 మందికి వచ్చాయని విద్యార్థుల యొక్క ప్రతిభను ఆయన ప్రశంసించారు. విద్యార్థి దశ నుంచి తమ మేధస్సుకు పదును చాలా అవసరమని సాంకేతికతను అందిపుచ్చుకోవాలని అలాగే సాంకేతిక నైతిక విలువలతో కూడిన విద్యను శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు విద్యార్థులకే సాటి అని సుమన్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ జానకిరామ్, పరీక్షల నిర్వహణ అధికారి శిరీష పాల్గొన్నారు.

ఘనంగా మేకొనన్స్-2కె23

విశాలాంధ్ర-మదనపల్లి: జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియం "మేకొనన్స్ - 2కె23" ను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమము కు ముఖ్య అతిథిగా డాక్టర్. మామిళ్ళ రవి శంకర్, విభాగాధిపతి, మెకానికల్ ఇంజనీరింగ్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ, తిరుపతి పాల్గొన్నారు. కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ మెకానికల్ ఇంజనీరింగ్ ఎవర్ గ్రీన్ అని, కోర్ జాబ్స్ చేసే వారికి కెరీర్ గ్రోత్ బాగుంటుంది అని అన్నారు. మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు 3డి ప్రింటింగ్, డ్రోన్ టెక్నాలజీ, ఈ వి ఆపరేటెడ్ వెహికల్స్ మొదలైన రంగాలలో ఉద్యోగ అవకాశాలు మెరుగుగా ఉన్నాయని ఆయన అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ మాట్లాడుతూ ఈ జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియం కు దేశ నలుమూలల నుంచి సుమారు 200 మంది విద్యార్థులు టెక్నికల్ పేపర్ ప్రెజెంటేషన్, క్విజ్, ప్రాజెక్ట్ ఎక్సపో, ఆటో క్యాడ్ డ్రాయింగ్, ఈవెంట్ లలో పాల్గొనడానికి వచ్చారని అని అన్నారు. విభాగాధిపతి డాక్టర్ లక్ష్మణ రావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ని నిర్వహిం చడానికి ప్రోత్సహించిన కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి కి మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల కు కృతజ్ఞతలు తెలియజేసారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర -రాజంపేట: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని కువైట్ ఎన్నారై టిడిపి ప్రధాన కార్యదర్శి మారోతు మల్లికార్జున నాయుడు, హవల్లి గవర్నరేట్ కోఆర్డినేటర్ ఓలేటి రెడ్డయ్య చౌదరి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్ర నాయుడు 74వ జన్మదిన సందర్భంగా కువైట్ నగరంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందన్నారు. ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు, కాకతీయ సేవా సమితి అధ్యక్షులు శివ నారాయణ, ఎన్ఆర్ఐ టిడిపి నాయకులు అస్మా గవర్నరేట్ ముస్తక్ ఖాన్, సికిందర్, శివ ముప్పవరం, మురళి, మనోహర్, రాజశేఖర్, పిడికిటి శివ తదితరులు పాల్గొన్నారు.

సాటిలైట్ ఇంటర్నెట్ స్టార్ లింక్ పేపర్ ప్రజెంటేషన్లో ఆదిత్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-మదనపల్లి: ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల మదనపల్లి, లో బీటెక్ రెండవ సంవత్సరం చదువుతున్న ఈసీ ఈ విభాగమునకు చెందిన విద్యార్థులు మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కాలేజీలో సాటిలైట్ ఇంటర్నెట్ స్టార్ లింక్ పేపర్ ప్రజెంటేషన్లో పృథ్వి నారాయణ నవీన్ కుమార్ రెడ్డి రెండవ బహుమతి గెలుపొందినారు. వీరిని కళాశాల డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి ప్రెసిడెంట్ నాగ మల్లారెడ్డి గారు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సతీష్ బాబు ఈసీ ఈ విభాగమునకు చెందిన హెచ్ ఓ డి డాక్టర్ వెంకట వరప్రసాద్ గెలుపొందిన విద్యార్థులను అభినందించారు..

జ్వరాలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : మలేరియా, డెంగు వ్యాధులు ప్రబల కుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ పి.రఫిఉల్లాఖాన్, మలేరియా సబ్ యూనిట్ అధికారి వై. ప్రసాద్ యాదవ్ తెలిపారు. శుక్రవారం డ్రైడే ఫ్రైడే సందర్భంగా లక్కిరెడ్డిపల్లి లోని నలందానగర్, మిస్పా చర్చి ప్రాంతాలలో పర్యటించి తొట్లల్లో, డ్రముల్లో నిల్వ ఉన్న నీటిలో అబేట్ ద్రావణం వేసి దోమలార్వ ఉన్న నీటిని తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని నీరు నిల్వ ఉన్న డ్రములు, తొట్లు వారంలో ఒక్కసారి నీటిని తీసివేసి ఒక్క గంట అరబెట్టవలెను. దోమల వలన డెంగు, మలేరియా, చికెన్ గున్యా వంటి జ్వరాలు ప్రబులుతాయని జాగ్రత్తలు పాటించాలన్నారు. ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు ఎక్కువ ఉన్న ప్రాంతాలలో అబేట్ స్రేయింగ్ చేయించాలన్నారు. ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ప్రతిరోజు గ్రామాలలో పర్యటించి జ్వర పీడితులు గుర్తించి వారికి సరైన మందులు అందజేస్తున్నారన్నారు. డాక్టర్ రఫి ఉల్లాఖాన్, మలేరియా సబ్ యూనిట్ అధికారి వై. ప్రసాద్ యాదవ్, విస్తరణ అధికారి యన్.దేవదానం, సూపర్‌వైజర్ యమ్. సురేంద్రారెడ్డి, ఏఎన్ఎం జవాహిర్ బేగ్, ఆశాలు పాల్గొన్నారు.

టిడ్కో ఇల్లా నిర్మాణాలకు మునిసిపల్ కమిషనర్‌కు వినతి

విశాలాంధ్ర - రాజంపేట: టిడ్కో ఇళ్ల నిర్మాణాలు చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ శుక్రవారం మున్సిపల్ కమిషనర్ ఎం.జనార్దన్ రెడ్డికి బత్యాల చెంగల రాయుడు తన అనుచరులు, కార్యకర్తలతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి హయాంలో పేద, మధ్యతరగతి వారికి తక్కువ ఖర్చుతో సౌకర్యవంతమైన ఇల్లు నిర్మించాలన్న సంకల్పంతో టిడ్కో ఇళ్ల నిర్మాణానికి పూనుకున్నదని., ఇందులో భాగంగా రాజంపేట మండలంలో బోయినపల్లి వద్ద 845 ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారని తెలిపారు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చాక టీడీపీ సంకల్పాన్ని పూర్తిగా నీరుగార్చేందుకు ప్రయత్నం చేస్తోందని అన్నారు. వెంటనే ఇళ్ల నిర్మాణం గావించి లబ్ధిదారులకు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తుపాకుల అశోక్ కుమార్, డాక్టర్ సుధాకర్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షులు గన్నేసుబ్బ నరసయ్య నాయుడు, మహిళా నాయకురాలు అనసూయమ్మ, గుగ్గిళ్ల చంద్రమౌళి, జడ శివ పాల్గొన్నారు.

నారాయణ స్కూల్‌లో ముందస్తు రంజాన్ వేడుకలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలోని బోస్ నగర్ లో గల నారాయణ స్కూల్లో ముందస్తు రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపల్ ఖాదరవల్లి తెలిపారు. ఈ సందర్భంగా నారాయణ పాఠశాలల ఏజీ ఎం చెన్నకేశవరాజు రంజాన్ విశిష్టతను విద్యార్థులకు వివ రించారు. కార్యక్రమంలో ఆర్ ఐ శంకర్ రెడ్డి, పాల్గొన్నారు.

టమోటా పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి: సీపీఐ,సీపీఎం

విశాలాంధ్ర -రామసముద్రం: సిపిఐ సిపిఎం ప్రచార బేరి జీపు జాత శుక్రవారం రామసముద్రం చేరుకుంది. సిపిఐ సిపిఎం జిల్లా కార్యదర్శిలు పి ఎల్ నరసింహులు శ్రీనివాసులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి ఈ దేశంలో రైతాంగాన్ని పూర్తిగా కార్పోరేట్ సంస్థలకు వ్యవసాయాన్ని అప్పగించే ప్రయత్నం చేస్తున్నా రని,రైతు పొలాల్లోనే రైతులను కూలీలుగా మార్చేటువంటి దుర్మార్గ మైన చట్టాలను తీసుకొస్తుందన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకువచ్చే అన్ని చట్టాలను ఈ రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి వైసీపీ ప్రతిపక్షంలో ఉన్న టిడిపి పార్టీలు రెండు కూడా ప్రజా రైతు వ్యతిరేక చట్టాలను సమర్థిస్తూ తమ ఎంపీలు పార్లమెంట్లో బలపరుస్తున్నా రన్నారు. స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్న ఈనాటి కి రైతు పంటకు కనీసం మద్దతు ధర కూడా ప్రకటించలేనటువంటి దయనీయమైన పరిస్థితిలో ఈ దేశంలో పాలకవర్గాలు ఉన్నాయని విమర్శించారు. ఈ రాష్ట్రంలో ఉన్న మూడు పార్టీలు బిజెపి అవలంబిస్తున్న రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తున్నారని వీరికి అధికారం దాహం తప్ప ప్రజా ప్రయోజనాలు గుంచి ఆలోసించడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మహేష్,కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ కృష్ణప్ప,సాంబశివ,రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామచంద్ర,సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కే మురళి,మండల నాయకులు సూరి,ఓబులేసు పాల్గొన్నారు.

టిప్పు సుల్తాన్ గ్రౌండ్‌కు రూ. 2 కోట్లు నిధులు మంజూరు

విశాలాంధ్ర- విశాలాంధ్ర రూరల్: ముస్లిం మైనారిటీ సోదరులతో కలిసి టిప్పు సుల్తాన్ మసీదు లో ప్రార్థనలు చేసిన ఎంపీ, ఎమ్మెల్యే. అనంతరం ఎంపీ నిధులతో రెండు కోట్లు గ్రౌండ్లో ప్రహరీ గోడకు నిర్మాణానికి శిలాఫలకాన్ని ప్రారంభించారు. మసీదులో ఎమ్మెల్యే ఎంపీ అందరు కలిసి ప్రార్థన చేశారు . ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ ముస్లింల సంక్షేమ కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ప్రహరి గోడ నిర్మాణానికి రెండు కోట్లు పనులకు శ్రీకారం చుట్టారని. తెలుగుదేశం ప్రభుత్వం పట్టించుకుని పాపాన్ని కూడా పోలేదని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏదైనా ఉందంటే వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అని అన్నారు. జరగబోయే రంజాన్ వేడుకల్లో ముస్లిం అందరూ సుఖ సంతోషాలతో చేసుకోవాలనితెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎండీసీ చైర్మన్ షమీం అస్లాం, చైర్మన్ మునజ కిరణ్ రెడ్డి, కౌన్సిలర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

అన్నమాచార్యలో అగ్నిమాపక సిబ్బందిచే మాక్ డ్రిల్

విశాలాంధ్ర - రాజంపేట: అగ్నిమాపక కేంద్రం అధికారి పి అనీల్ కుమార్, డీడీఆర్ఎఫ్ఓ, పి శివశంకర్ రెడ్డి ఎస్.ఎఫ్.ఓ, వారి సిబ్బంది బి సత్యరాజు ఎల్.ఎఫ్ఓ, బీసీఆర్ సుబ్రమణ్యం, ఎల్.ఎఫ్ఓ, సి నాగూర్ బాష, డీఓపీ, ఎస్.వి సుబ్బయ్య, ఎఫ్.ఎం, యు రాజన్న, హెచ్.జీలు మాక్ డ్రిల్ కార్యక్ర మం నిర్వహించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి కళాశాలలో ఫైర్ సిస్టమ్ మానిటరింగ్ టీమ్ చే మాక్ డ్రిల్ కార్యక్రమం నిర్వహిం చడం జరుగుతోంది. ఇందులో భాగంగా గురువారం రాజంపేట అగ్నిమాపక కేంద్రం వారి సహాయంతో మాక్ డ్రిల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో అగ్నిమాపక అధికారి శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ ఏదైనా అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలి, తమను తాము ఎలా రక్షించుకోవాలి అనే విషయాలపై విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. తమ కళాశాలను సందర్శిం చి విద్యార్థులకు అమూల్యమైన సూచనలు, సలహాలు ఇచ్చినందుకు కళాశాల యాజమాన్యం అగ్నిమాపక అధికారి శివశంకర్ రెడ్డికి, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

విశాలాంధ్ర- నందలూరు: మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగని తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ విద్యావేత్త చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. శుక్రవారం మండలంలోని నాగిరెడ్డిపల్లె, నీలిపల్లి, టంగుటూరు గ్రామాల్లో ఆయన ఏర్పాటుచేసిన రంజాన్ తోఫాను ముస్లిం సోదర, సోదరీమణులకు పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వ హయాంలో ముస్లిం సోదరులకు పండుగను ఘనంగా సంతోషంగా జరుపుకునే దానికి ప్రతి రంజాన్ పండుగ రోజు చౌక దుకాణాల ద్వారా చంద్రన్న రంజాన్ తోఫాను పంపిణీ చేసేవారని అదే స్ఫూర్తితో రంజాన్ సందర్భంగా నియోజకవర్గంలోని దాదాపు 4 వేల ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నాయకులు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, మాడపూరి హేమలత, తోట శివశంకర్, షేక్ నూరుల్లా, కల్లూరు సుబ్బ రాయుడు, రియాజ్, కాజా, పీరా, జుల్ఫికర్,షఫీఉల్లా, ఫయాజ్,సతీష్ రాజు, శేషారెడ్డి, వెంకటేష్, సూర్యరాజు, రాజేష్ వర్మ, వినోద్ రెడ్డి, రాజశేఖర్ తోటమల్లి, ఆది సురేష్ పాల్గొన్నారు.

సలావుద్దీన్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి మాజీ మున్సిపల్ చైర్మన్ సలావుద్దీన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి శుక్రవారం సాయంత్రం రాయచోటి పట్టణములోని సలావుద్దీన్ ఇంటికి వెళ్ళి పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. త్వరగా పూర్తి స్థాయిలో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా కోలుకోవాలని మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి ఆకాంక్షించారు.

క్రమశిక్షణ,దాతృత్వం,ధార్మిక చింతనల కలయిక రంజాన్

- శుభాకాంక్షలు తెలిపిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రంజాన్ క్రమశిక్షణ,ధాతృత్వం, ధార్మిక చింతనల కలయిక అని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మత సామరస్యానికి, పరస్పర సదవగాహనకు ప్రతీకగా రంజాన్ నిలుస్తోందని తెలిపారు. నెలరోజులు కఠోరవ్రతం పాటించిన వారి శ్రమకు పరిపూర్ణ ప్రతిఫలం లభించే రోజు అని ఆయన అన్నారు.ఈ మాసం వాతావరణం అంతా పుణ్య కార్యం,దైవభీతి అనే సుగుణాలతో నిండిందన్నారు. రంజాన్ మాసంలో వికసించిన ఆధ్యాత్మికత, ప్రేమ,దయ,సామరస్యపు కుసుమాలు ప్రజల జీవితాలలో గుభాళించాలని ఆయన ఆకాంక్షించారు. దుష్ట చింతల్ని ,దురాగతాన్ని,కుహన సంస్కారాన్ని ఎదుర్కొని సత్ప్రవర్త నను నమాజ్ నేర్పిస్తుందన్నారు. ఈ మాసంలోనే పవిత్ర ఖురాన్ గ్రంధం ఆవిష్కరించిం దనీ, రోజా(ఉపవాస వ్రతం) ఆరాధనను దైవం ఈ మాసం లోనే నిర్ణయించినందున రంజాన్ పండుగకు పవిత్రత,గొప్పదనం వచ్చాయని ఆయన వివరించారు.సకల శుభాలను సమృద్ధిగా ఈ రంజాన్ అందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు శ్రీకాంత్ రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా నిరాశ్రయ కుటుంబాలకు జీవనజ్యోతి

విశాలాంధ్ర-రామాపురం : ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా నిరాశ్రయ కుటుంబాలకు జీవనజ్యోతి అని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ జి.పురుషోత్తం రెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం రామాపురంలోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ఖాతాదారులు ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలకు చెక్కులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నల్లగుట్టపల్లె గ్రామం బీసీ కాలనీ చెందిన గంప శ్రీనివాసులు మరణించిన దృశ్య తన భార్య రెడ్డమ్మకు రెండు లక్షల రూపాయలు. రాచపల్లి గ్రామం గంగనేరు కు చెందిన ఆంజనేయులు మరణించిన దృశ్య తన భార్య లక్ష్మీదేవికి 2 లక్షల రూపాయల చెక్కులను ఆంధ్ర ప్రతీ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ కె.మంజుల ఫీల్డ్ ఆఫీసర్ జ్యోతి ప్రకాష్ ఆధ్వర్యంలో ఆర్ఎం పురుషోత్తం రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ఎం పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారులు అందరూ తప్పక పీఎం జెజెబివై బీమా ద్వారా సంవత్సరానికి 436 రూపాయలను చెల్లించి రెండు లక్షల రూపాయల బీమా సౌకర్యం పొందాలని అన్నారు. అదేవిధంగా పిఎంఎస్‌బివై ద్వారా సంవత్సరానికి 20 రూపాయలు చెల్లించి 4 లక్షల రూపాయల ప్రమాద బీభ సౌకర్యాన్ని పొందవచ్చని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ తప్పక భీమాను ఖాతాదారులు అందరూ చేయించుకోవాలని ఆయన కోరారు. కొంతమంది అవగాహన లోపం వలన బీమా చేయించుకోలేక ఎన్నో కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని తమ కుటుంబం బాగుకోసం ప్రతి ఒక్క ఖాతాదారుడు తప్పక బీమా సౌకర్యానికి పొంది తన కుటుంబాలను ఉజ్వల భవిష్యత్తులో నడిపించుకోవాలన్నారు. చేసిన బీమాను సంవత్సరం తర్వాత రెన్యువల్ చేసే సౌకర్యం మరవకూడదని ఆయన అన్నారు. అంతేగాక బీమా సొమ్ము వృధాగా ఖర్చు పెట్టుకోకుండా బ్యాంకులోని డిపాజిట్ చేసుకొని కుటుంబాలను పోషించుకోవాలని ఆయన తెలిపారు. బీమా కోసం మనం బ్యాంకుకు చెల్లించేది గోరంతని మనకు చేతికందేరి కొండంతని ఆయన తెలిపారు. డబ్బులు ఉన్నవారు అధిక వడ్డీకి ఆశపడి మోసపోకుండా బ్యాంకులో డిపాజిట్ రూపంలో దాచుకుంటే బ్యాంక్ మంచి వడ్డీని ఇవ్వడమే కాకుండా భద్రతాపరంగా ఎన్నో ఉపయోగాలు ఉంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ కే. మంజుల. ఫీల్డ్ ఆఫీసర్ జ్యోతి ప్రకాష్. లబ్ధిదారులు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు లోఅవినీతి: మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆరోపణ

విశాలాంధ్ర- మదనపల్లి : రాష్ట్రం వక్ఫ బోర్డులో నాలుగువేల కోట్ల అవినీతి జరిగిందని మదనపల్లి మాజీ ఎమ్మెల్యే షాజహాన్ భాషభాషా ఆరోపించారు. శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కర్నూలు నుండి వైజాగ్ వరకు వక్ఫ్ బోర్డు ఆస్తులు అన్ని అమ్మేశారని. ఆరోపించారు. దీనిలో ఒక ఎమ్మెల్యే ఎంత అవినీతి చేశారని నిరూపిస్తున్నారు. నలుగురు ముస్లిం ఎమ్మెల్యేలు కూడా దీనిలో అవినీతికి పాల్పడాలని అన్నారు. మదనపల్లెలో టిప్పు సుల్తాన్ మైదానంలో రెండు కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్టు ప్రచారం జరుగుతుందన్నారు. ఈ రెండు కోట్ల నిధులు సంబంధించి ఎక్కడ జీవో లేదని కేవలం నిరుపేదలైన ముస్లిం మైనార్టీలను మోసం చేయడానికి ఆరోపించారు. మదనపల్లి ఎమ్మెల్యే పై అవినీతి ఆరోపణలు ఉన్నాయని దీనిపైన చర్యలు తీసుకోవాలని వక్ఫ్ కార్యదర్శి కి కోరినట్లు ఆరోపించారు. ఆస్తులను జామియా మెసేజ్ కమిటీ తీసుకుంటుందని తెలిపారు. టిప్పు సుల్తాన్ మైదానంలో 30 కోట్లతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. దాదాపు 110 రూములు ఏర్పాటు చేసి పేద ప్రజలకు జీవనోపాధి కోసం కేటాయించడం జరిగింది అన్నారు. అలాంటి దాంట్లో మీరు శిలాఫలకం వేయడానికి మీరు ఎవరని. ప్రశ్నించారు. ..ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్ ఏ మస్తాన్ పటాన్ ఖాదర్ ఖాన్ నాగూర్ రాచకొండ మధుబాబు ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్లోబల్ ఇంజనీరింగ్ కాలేజీలో గందరగోళం : భయాందోళనలో విద్యార్థులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర శివార్లలోని గ్లోబల్ ఇంజనీరింగ్ కాలేజి హాస్టల్ విద్యార్థులు భయాందోళనలకు గురయ్యారు. కాలేజీ యాజమాన్యానికి, ఆర్టీసీ చైర్మన్ దుగ్గాయిపల్లె మల్లికార్జున్ రెడ్డి సోదరుడు వీరారెడ్డి అనే వ్యక్తికి మధ్య ఉన్న ఆస్తి తగాదాల నేపథ్యంలో కొందరు వ్యక్తులు దౌర్జన్యంగా కాలేజీని తమ ఆధీనంలోకి తీసుకుని హాస్టల్ విద్యార్థులు లోపల ఉండగానే, సెక్యూరిటీని, ఇతర సిబ్బందిని బయటకు పంపి తాళాలు వేశారు. కాలేజీకి ఎవరూ విద్యార్థులు రాకుండా గేట్లు వేయడంలో వందలాది మంది విద్యార్థులు బయటే ఉండిపోయారు. కాలేజీ యాజమాన్యంతో ఉన్న సమస్యలను పరిష్కరించుకునే క్రమంలో హాస్టల్ విద్యార్థులను నిర్బంధించే విధంగా ప్రవర్తించడంతో లోపల ఉన్న విద్యార్థులు కాలేజీ ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో కాలేజీ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాలేజీని కొందరు ఆధీనంలోకి తీసుకుని హల్ చల్ చేయడంతో వచ్చిన విద్యార్థులు, లోపల ఉన్న విద్యార్థులు భయాందోళనలకు గురయ్యారు. కాలేజీలో రౌడీలు ఉన్నారని, తమ విద్యార్థుల పట్ల వారు దురుసుగా ప్రవర్తిస్తున్నారని జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు కాలేజీ ప్రిన్సిపాల్ చెప్పారు. కాలేజీ వద్ద పరిస్థితి చేదాటడంతో పోలీసులు అక్కడికి చేరుకుని, బయట వ్యక్తులు వేసిన తాళాలను పగులగొట్టి విద్యార్థులను క్లాసులకు పంపారు. అయితే కాలేజీ యాజమాన్యం ఫిర్యాదు ఇస్తే చర్యలు తీసుకుంటామని చెన్నూరు పోలీసులు తెలిపారు. పోలీసుల సమక్షంలో ఈ స్థలం పంచాయితీ జరిగినా, ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వకపోగా దౌర్జన్యంగా కాలేజీని ఆక్రమించుకుని విద్యార్థులను భయపెడుతున్నారని ప్రిన్సిపాల్ ఆరోపించారు.

రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మలిశెట్టి వెంకటరమణ

విశాలాంధ్ర -రాజంపేట: పవిత్ర రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో, ఆనందంగా జరుపుకోవాలని రాజంపేట జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మలి శెట్టి వెంకట రమణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రత, క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక మేళవింపే రంజాన్ పర్వదినాన్ని ప్రతి ఒక్క ముస్లింలు ఆనందంగా జరుపుకోవాలని అన్నారు.ముస్లిం సోదరీ సోదరీమణులు ప్రతీ ఇంటా పండుగను సుఖ సంతోషాలతో జరుపు కోవాలన్నారు. ఈ రంజాన్ పండుగ సందర్భంగా అందరికీ అల్లాహ్ ఆశీస్సులు, దీవెనలు అందాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. ఈ రంజాన్ పర్వదినం.. మీ కుటుంబాల్లో అందరికీ పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని ప్రసాదించాలని, సుభిక్షంగా కలకళలాడాలని ఆకాంక్షిస్తూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

కందుల కుటుంబాన్ని అందరూ ఆదరిస్తూ వస్తున్నారు

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్: మా కుటుంబాన్ని తరతరాలుగా ముస్లింలు క్రిస్టియన్లు ప్రతి ఒక్కరు ఆదరిస్తూ ఉన్నారని కందుల గ్రూప్ ఆఫ్ అధినేత కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) అన్నారు కడప నగరంలోని అల్మాస్ పేట లో ఏర్పాటుచేసిన ఈద్ ముబారక్ లో ప్రార్థనలు చేసి అలాగే ఇఫ్తార్ విందులో పాల్గొని ఆయన మాట్లాడుతూ గతంలో మా అబ్బ మా నాన్నల కు మీరు అందిస్తున్న ఆదర అభిమానులు రాబోయే రోజుల్లో మీ అందరిని కలుపుకొని మీ ఆదరభిమానాలను పొందుతానని తెలిపారు మాకు పార్టీలతో సంబంధం లేదు కానీ ప్రతి ఒక్కరు మాకు అవసరమని తెలిపారు అనంతరం ముస్లిం వక్తులు మాట్లాడుతూ కడప నివాసి ప్రాంతాలలో ఎక్కువ మంది నిరుపేదలు ఉండేవారిని వారందరికీ కందుల శివానందరెడ్డి త్రాగునీరు అందించిన ఘనత వారికే దక్కుతుందన్నారు. ఎక్కడైతే పేదలు నివసించే ప్రాంతాలలో మున్సిపాలిటీ నీరు చేరని ప్రాంతాలను గుర్తించి వారికి మంచినీరు అందించిన ఘనత కందుల శివానందరెడ్డి కే దక్కుతుందన్నారు. కందుల శివానందరెడ్డి ఎమ్మెల్సీగా ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ గర్వం లేకుండా ప్రతి ఒక్కరితో కలుపుకుంటూ సామాన్య జీవితాన్ని గడిపిన వ్యక్తి అని కొనియాడారు. కందుల శివానందరెడ్డి అజాతశత్రువు అని కొనియాడారు. ఆయన చేసిన సేవలు మరువలేనివని తెలిపారు గతంలో కందులు శివానందరెడ్డి రాజకీయాలను శాసించారని గతంలో శివానందరెడ్డి ఏ విధంగా అయితే ప్రజలను కలుపుకొని అలాగే ఈ తరంలో కూడా యువకులను కలుపుకొని పోవడంలో నాని కూడా అందరి వాడిలా కలుపుకొని పోయి అందరి మన్ననలను పొందగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అమీర్ బాబు, డాక్టర్ సోహెల్, జిలాన్, నాజర్, అలీ అక్బర్, గౌస్ చాక్లెట్, సయ్యద్ సమ్మద్, ముస్లిం మత పెద్దలు, ముస్లిం యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలన, సమసమాజ స్థాపన లక్ష్యం: బత్యాల

విశాలాంధ్ర-రాజంపేట: పేదరిక నిర్మూలనే టీడీపీ ధ్యేయమని.. పేదరిక నిర్మూలన, సమసమాజ స్థాపన టిడిపి భావజాలమని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి బత్యాల చెంగలు రాయుడు తెలియజేశారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1982 మార్చి 29 న తెలుగువారి ఆత్మ గౌరవ నినాదంతో నందమూరి తారక రామారావు తెలుగు దేశం పార్టీని స్థాపించి కేవలం ఎనిమిది నెలల కాలంలోనే ఎన్నికల బరిలోకి దిగి అత్యధిక మెజారిటీతో గెలుపొంది తెలుగువారి ఆత్మగౌరవాన్ని దేశ, విదేశాలలో చాటారని తెలిపారు. ఎన్టీఆర్ నాయకత్వంలో పేదల సంక్షేమానికి చిహ్నంగా, అన్ని వర్గాలకు సమాన అవకాశాలను కల్పించడమే కాకుండా పాలనా వికేంద్రీకరణకు నాంది పలకడం జరిగిందని అన్నారు. తెలుగుజాతి సమగ్రాభివృద్ధికి సంకేతంగా తెలుగుదేశం పార్టీ రూపొందించబడిందని తెలిపారు. ప్రస్తుత పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పార్టీ భావజాలాన్ని పుణికిపుచ్చుకున్నారని., పేదరిక నిర్మూలన ధనిక పేద అసమానతలను రూపుమాపడం ద్వారా ప్రజలను పేదరిక విష వలయం నుండి విముక్తి చేయాలన్నదే టిడిపి సంకల్పమని., ఇందుకుగాను మిషన్ మోడ్ అప్రోచ్ తో పేదరిక నిర్మూలన కొరకు ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మొట్టమొదటిసారిగా 40 లక్షల కుటుంబాలకు రూ 2 కే కిలో బియ్యం టిడిపి హయాంలోనే ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రజల ఆర్థిక వ్యవస్థ బలోపేతంతో పాటు సాంఘిక, సాంస్కృతిక, ఆర్థిక, ప్రాంతీయ అసమానతల తొలగింపు పై ప్రత్యేక శ్రద్ధ వహించడం, సాంకేతికత అభివృద్ధితో అంతర్జాతీయ స్థాయి నాయకులుగా ఎదిగేందుకు కావలసిన సహాయ సహకారాలు అందించడం, జన్మభూమి స్ఫూర్తితో కుటుంబాన్ని ఒక యూనిట్ గా పరిగణించి ప్రోత్సహించడం టిడిపి భావజాలంలోని అంశాలని తెలిపారు. ధనిక పేద అంతరాలను పోర్చాలంటే కుటుంబమే ప్రామాణికంగా, సాంకేతికతను వారధిగా వినియోగించి సాధికారత సాధించడమే ఏకైక మార్గమని పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు విశ్వాసమని తెలిపారు. ప్రస్తుత రాష్ట్ర ఖజానా రూ 2,967 కోట్లు ఉన్నప్పటికీ పేదలకు కూడు, గుడ్డ, గూడు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ సుధాకర్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తుపాకుల అశోక్ కుమార్,గుగ్గిళ్ళ చంద్రమౌళి, కుమార్, అనసూయమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించండి:ఎస్పీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: స్టేషన్లో పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ గంగాధర్ రావు పేర్కొన్నారు. శుక్రవారం సంబేపల్లి స్టేషన్ ఆయన ఆకస్మికతనికి చేశారు. స్టేషన్లో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్కు న్యాయం కోసం వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా స్నేహభావంతో పలకరించి సమస్యను పరిష్కరించాలన్నారు. పోలీసులు విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. భూ సమస్యలపై ఏవైనా ఫిర్యాదులు వస్తే సత్వరమే రెవెన్యూ తో చర్చించి సమస్యలు మరింత జటిలం కాకుండా పరిష్కరించాలన్నారు. ఈయన వెంట రూరల్ సీఐ లింగప్ప సంబేపల్లి ఎస్సై ఎస్ఎండి షరీఫ్ పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు :చింతల రమేష్

విశాలాంధ్ర-పీలేరు: స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదంటూ వైయస్సార్ పార్టీ కన్వీనర్ చింతల రమేష్ రెడ్డి, కలికిరి పంచాయతీ సర్పంచ్ రెడ్డివారి ప్రతాప్ కుమార్ రెడ్డికి విలేకరుల సమావేశంలో హెచ్చరించారు. ఈరోజు అనగా శుక్రవారం మదనపల్లి రోడ్డు నందు గల ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి నిన్న వైఎస్ఆర్ పార్టీ ఎమ్మెల్యే పైన మరియు కార్యకర్తల పైన చేసిన అనుచిత వ్యాఖ్యలు వీడియోలు పై సమాధానం ఇస్తూ(కౌంటర్) పార్టీని అడ్డుపెట్టుకొని పార్టీ కార్యకర్తలతో మమేకమై ప్రతి ఒక్కరిని వాడుకొని సర్పంచ్ గా గెలిచి ఈరోజు ఈ మాటలు మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని, ఇసుక గురించి అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నావు గతంలో నీవే రీచల్ ఏర్పాటు చేసి అందరిని తెలుగుదేశం వారిని అడ్డుపెట్టుకొని ఇసుఖ ఫీచులు ఏర్పాటు చేసి సంపాదించింది నువ్వు కాదా అని హెచ్చరించారు. ఇంకోసారి ఎమ్మెల్యే పైన నా పైన ఇసుక పైన మాట్లాడితే ఊరుకునేది లేదంటూ హెచ్చరించారు. కలికిరి 2 ఎంపీటీసీ భర్త మధు మాట్లాడుతూ దమ్ముంటే నీకు ధైర్యం ఉంటే రాజీనామా చేసి రా నువ్వు నేను పంచాయతీ సర్పంచ్ గా నిలబడి తేల్చుకుందాం, ధైర్యం ఉంటే ఎదురుగా పోరాడాలని, టీ బంకుల దగ్గర మాట్లాడరాదని తీవ్రంగా హెచ్చరించారు. మేమంతా ఆరోజు సాయం చేసి ఓట్లు వేస్తే నేను గెలిచావు అలాంటిది నీకు ఎమ్మెల్యేకే పోలిక, మాటలు ఎందుకు నన్ను ఓడించి తరువాత ఎమ్మెల్యే మాట ఎత్తు అని హెచ్చరించారు. విద్యార్థి విభాగం నాయకుడు మలతోటి నరేష్ మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ కార్యకర్తలను నాయకులను వాడుకొని ఓట్లు వేయించుకొని ఈరోజు ఎమ్మెల్యే మాట ఎత్తడం సరికాదని ఇంకోసారి ఎమ్మెల్యే మాట గాని ఎత్తితే ఊరుకునేది లేదని ఖబర్దార్ అని సవాల్ విసిరారు. మైనార్టీ యువ నాయకుడు వేంపల్లి ఫయాజ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పార్టీలకు వెన్నుపోటు పొడిచాడు అని చెప్పినావు చెప్పుకుంటున్నావు వైయస్సార్ పార్టీలో ఉండి సర్పంచ్గా గెలిచి ఎంపీటీసీగా గెలిచి పార్టీకి రాజీనామా చేయకుండా తెలుగుదేశం పార్టీలో చేరిన నీది వెన్నుపోటు రాజకీయమా ఎమ్మెల్యేది వెన్నుపోటు రాజకీయమని అని ప్రశ్నించాడు. ప్రతిసారి మా కుటుంబం పై అలాగా జనం అలగా జనం అంటున్నావు అదే అలాగా జనం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లందరూ ఓట్లు వేస్తేనే కదా నువ్వు గెలిచావు దీనికి సమాధానంగా రాబోవు ఎన్నికల నీకు ఏ విధంగా బుద్ధి చెప్పాలో సమాధానం ఇవ్వాలో ప్రజల సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రమేష్ రెడ్డి జడ్పిటిసి పద్మజ లోకవర్ధన్, మండల సచివాలయ కన్వీనర్ రెడ్డప్ప, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి వి హరి, సర్పంచ్ వెంకటరెడ్డి, నాయకులు సతీష్ రెడ్డి, రత్నశేఖర్ రెడ్డి, మైనార్టీ యువ నాయకులు వేంపల్లి ఫయాజ్ వేంపల్లి బావాజీ, మహేందర్ రెడ్డి, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

నిత్యం ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో నివారణకు చర్యలు తీసుకోవాలి:డిఎస్పీ

జాతీయ, ఆర్ అండ్ బి, మునిసిపల్, రవాణా శాఖ అధికారులతో డిఎస్పీ సమావేశం

విశాలాంధ్ర- మదనపల్లి రురల్: జాతీయ,మున్సిపల్,ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రహదారుల్లో జరిగే ప్రమాదాల నివారణ పై మదనపల్లి డిఎస్పి కే.కేశప్ప ప్రత్యేక సమావేశం నిర్వహించారు. బుధవారం డిఎస్పి బంగ్లాలో నేషనల్ హైవే, మున్సిపల్, ఆర్ అండ్ బి,రవాణా శాఖ అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేశప్ప మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఎక్కువగా వాహన ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఏ ప్రాంతంలో అయితే ఎక్కువగా ప్రమాదలు జరుగుతున్నాయో ఆ ప్రాంతంలో నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా జాతీయ రహదారుల్లో ఎక్కువ ప్రమాదన జరిగి ప్రజలు, విద్యార్థులు, యువకులు, ప్రయాణికులు చనిపోవడం జరుగుతుందన్నారు. ఒక ప్రమాదం జరిగితే అందులో ఎవరైనా చనిపోతే ఆ కుటుంబ వీధిన పడే అవకాశం ఉందన్నారు. వాహనదారులు, డ్రైవర్లు, యజమానులతో సమావేశాలు నిర్వహించి రోడ్డు ప్రమాదల వల్ల జరిగే నష్టాలను వారికి తెలియజేయాలని సూచించారు. అతివేగం, ఓవర్ టేకింగ్, ప్రమాదకర మలుపులు వద్దే ఎక్కువగా యాక్సిడెంట్లు జరుగుతున్నాయన్నారు. జాతీయ రహదారుల్లో దూరం ప్రయాణం చేసే ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచనలు ఇవ్వాలని చెప్పారు. ఈ రోడ్డు ప్రమాదల నివారణలో సంబంధించిన అధికారులు అప్రమత్తమై జరిగే ప్రమాదాల్లో ఒక్కరి ప్రాణానైనా కాపాడాలని కోరారు. జిల్లా ఎస్పీ గంగాధర్ రావు సూచనలు మేరకు రోడ్డు ప్రమాదాల నివారణలో అందరూ నడుం బిగించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్టీవో దినేష్ చంద్ర, నేషనల్ హైవే డి ఈ శివరాం, మున్సిపల్ డి.ఈ. పల్లవి పాల్గొన్నారు.

రంజాన్ తోఫా కానుకలను పంపిణీ చేసిన చమర్తి జగన్ రాజు

విశాలాంధ్ర -రాజంపేట: మండల కేంద్రంలోని శుక్రవారం ఊటుకూరు పంచాయతీ, సున్నపురాళ్ళపల్లి గ్రామంలో పర్యటించిన ప్రముఖ విద్యావేత్త రాజంపేట నియోజకవర్గ సీనియర్ నాయకులు చమర్తి జగన్ రాజు. సున్నపురాళ్ళపల్లి, ఎన్టీఆర్ కాలనీ,రాజంపేట పాత బస్టాండ్ నందు ఉన్నా మసీదు కమిటీ అధ్యక్షులు యాసిన్, వైస్ ప్రెసిడెంట్ ఇక్బాల్ ఆయా మసీదు కమిటీ పెద్దలు వేంపల్లి భాష,మస్తాన్, గార్ల ద్వారా ముస్లింకి రంజాన్ తోఫా కానుకలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వ హయాంలో ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ రోజు రంజాన్ తోఫా పంపిణీ చేసేవారని,అదే స్ఫూర్తితో దాదాపు 4000 మందికి ముస్లిం కుటుంబ సభ్యులకి రంజాన్ తోఫా అందజేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన జగన్ రాజు తెలిపారు. ఈకార్యక్రమంలో అయన వెంట రాజంపేట టిడిపి మండల ఉపాధ్యక్షులు సతీష్ రాజు, తాళ్ళపాక అంజన్ రాజు,టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్, విజయ్ కుమార్ నాయుడు, యువ నాయకులు సూర్యనారాయణ రాజు,వెంకటేష్ యాదవ్, శేషారెడ్డి,ఎన్టీఆర్ కాలనీ,హరి మహమ్మద్ గౌస్,అబ్దుల్లా మున్నా,రాజేష్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సుగవాసి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ముస్లిం సోదరులు నేడు జరిగే ఈద్ ఉల్ ఫితర్ రంజాన్‌ను సుఖసంతోషాలతో జరుపుకోవాలని మాజీ టీటీడీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబు అన్నారు. రంజాన్ ఉపవాసాలను దైవసమానంగా ముస్లింలు విశ్వసిస్తారని, నెల రోజుల పాటు ఉపవాసాలు, దీక్షలు, ఆధ్యాత్మిక చింతన, దానాలు, ధర్మాలు ఇవన్నీ రంజాన్ మాసంలో ఒక భాగమని, ప్రతి ముస్లిం జీవిత సార్థకతకు దేవుడిచ్చిన వరం రంజాన్ అని నెలవంకతో ప్రారంభమై రంజాన్ మాసం మళ్లీ నెలవంక కానరావడంతో ముగుస్తుందన్నారు. ఇలాంటి పవిత్ర రంజాన్‌ప ండుగను ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, అలాగేరాయచోటి నియోజకవర్గ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలను ప్రసాద్‌బాబు తెలియజేశారు.

గంగాభవాని అమ్మవారి ఆలయంలో లక్ష కుంకుమార్చన

విశాలాంధ్ర-సిద్ధవటం : శ్రీశ్రీశ్రీ గంగాభవాని అమ్మవారి ఆలయంలో ఆలయ ట్రస్టు అధ్యక్షుడు మాడా పెద్ద సుబ్బరాయుడు, రామకృష్ణల ఆధ్వర్యంలో అమ్మవారికి అత్యంత ప్రీతికరమైన పూజ 'లక్ష కుంకుమార్చన' (పుణ్య స్త్రీ వ్రతం) ఘనంగా నిర్వహించారు. మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ బంగారుపేటలో వెలసిన శ్రీశ్రీశ్రీ గంగాభవాని అమ్మవారి ఆలయంలో 31వ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం గణపతి పూజ, స్వస్తివాచనము, మాతృకాపూజ, ఆచార్యాది ఋత్విక్ వరణము, రక్షాబంధనము, పంచగవ్య ప్రాశనము, నవగ్రహవాస్తు, సర్వతోభద్ర మండల ఆరాధనలు, అష్టోత్తర శతకలశాభిషేకం, అర్చనలు, మంగళహారతి, పుష్పం పూజలు నిర్వహించారు. కుంకుమార్చన పూజలో మహిళలు భారీ ఎత్తున పాల్గొని ఎరుపు రంగు వస్త్రాలు ధరించి పూజలు నిర్వహించారు. అనంతరం పూజలో పాల్గొన్న వారికీ అమ్మవారి ప్రసాదంగా పసుపు కుంకుమలు నిర్వాహకులు అందజేశారు.

బాటసారులకోసం చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-రామాపురం : మండలంలోని నల్లగుట్టపల్లి పంచాయతీ గంగనేరు క్రాస్ రోడ్డు వద్ద శుక్రవారం నల్లగుట్టపల్లి బీసీ కాలనీకి చెందిన తిరుపతి రామయ్య జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని రామయ్య కుమారుడు తిరుపతి రఘునాథ శుక్రవారం. ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా రఘునాథ మాట్లాడుతూ వేసవికాలంలో బాటసారుల దప్పిక తీర్చడం చాలా పుణ్యకార్యమని అందువలన తన తండ్రి జ్ఞాపకార్థముతో చలివేంద్రా న్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గంగనేరు క్రాస్ వద్ద ప్రతిరోజు వేల సంఖ్యలో విద్యార్థులు బాటసారూలు అధిక సంఖ్యలో ఈ ప్రాంతంలో ఎండకు వేచి ఉంటారని వారి దప్పికను దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అంతేగాక సమీపంలోని బీసీ కాలనీలో వేసవికాలం నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్నందువలన తన సొంత ఖర్చులతో ప్రతిరోజు నీళ్ల ట్యాంకర్లతో ప్రజల నేటి కష్టాలను తీరుస్తున్నట్లు రఘునాథ తెలిపారు.

మత సామరస్యానికి ప్రతీక- రంజాన్

విశాలాంధ్ర-పొరుమామిళ్ల : మైదుకూరు రోడ్డులోని శ్రీ వైష్ణవి సిబియస్ఇ పాఠశాలలో ముందస్తు రంజాన్ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ముఖ్య అతిథిగా కరస్పాండెంట్ రామకృష్ణ మాట్లాడుతూ మన భారతదేశం సర్వమతాలకు నిలయమని, ముస్లింలు పాటించే ఉపవాస దీక్షలు ఎంతో పవిత్రమైనవి అని కొనియాడారు. డైరెక్టర్ కళ్యాణి మాట్లాడుతూ హిందువులకు భగవద్గీత ఎలాగో క్రైస్తవులకు బైబిల్ ఎలాగో ముస్లింలకు ఖురాన్ అలాంటి పవిత్రమైన గ్రంథం అని, రంజాన్ పండుగ ప్రేమ దాతృత్వాలకు ప్రతీక అని తెలిపారు. ప్రిన్సిపాల్ మల్లికార్జున మాట్లాడుతూ సర్వమత సమ్మేళనానికి వేదిక భారతదేశం అని, ప్రపంచంలోని ఏ దేశం కూడా ఇన్ని మతాలు, భిన్న జాతులు ఎన్నో రకాల తెగలు ఉన్నా భిన్నత్వంలో ఏకత్వంతో అంతా భారతీయులం అనే స్ఫూర్తితో కలసి మెలసి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ ఆడం, ఉపాధ్యాయులు, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

వైభవంగా అష్టోత్తర కలశాభిషేకం

విశాలాంధ్ర వల్లూరు : పవిత్ర పుణ్యక్షేత్రం పుష్పగిరి శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి నందు వైభవంగా అష్టోత్తర కలశాభిషేకం నిర్వహించారు. శుక్రవారం పుష్పగిరి క్షేత్రం బ్రహ్మోత్సవాల సందర్భంగా అష్టోత్తర కలిశాభిషేకం నిర్వహించారు. కొండపై చెన్నకేశవ స్వామి ఆలయంలో స్వామివారికి ఉదయం పంచమన్నది పవిత్ర జలంతో అభిషేకం నిర్వహించారు. అనంతరం సుప్రభాత సేవ, తోమాల సేవ నిర్వహించారు. శ్రీ కామాక్షి వైద్య నాదేశ్వరుని ఆలయంలో పురుషాన్ మృగ వాహనం, కొండపైన శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో పెద్ద శేష వాహనంపై స్వామివార్ల ఊరేగింపు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

తోఫా కూడా ఇవ్వలేని వైకాపా ప్రభుత్వం

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్: పేద ముస్లింలను వైకాపా పాలకులు విస్మరించారని రంజాన్ పండుగ సంతోషంగా చేసుకోనివ్వడంలేదని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరోసభ్యుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కడపలోని గాయత్రి టవర్స్లో తన సతీమణి మాధవితో కలిసి ముస్లిం మహిళలకు సుమారు రూ. 2లక్షల ఈద్ అందించారు. ఈసందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉండగా రంజాన్ పండుగను అందరూ సంతోషంగా చేసుకోవాలన్న సంకల్పంతో రంజాన్ తోఫా అందిచేవారమని అయితే వైకాపా అధికారంలోనికి రాగానే ముస్లింలను విస్మరించారన్నారు. మీరందరి సంతోషమే మా సంతోషమని అందుకోసమే రంజాన్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలన్న సంకల్పంతో ఈద్ ఇస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో తెలుగుయువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జియావుద్దీన్, మహ్మదా, సయ్యద్నాయబ్, జహీర్, శివ, బాబీతదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ను తనిఖీ చేసిన ఎస్పీ

విశాలాంధ్ర-రామాపురం : రామాపురం పోలీస్ స్టేషన్ను అన్నమయ్య జిల్లా ఎస్పీ గంగాధర్ రావు శుక్రవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు .ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కర్నూలు - చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలంలో ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయనీ వాటి నివారణకు జాతీయ రహదారిలో ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి కలెక్టర్ నివేదిక పంపడం జరిగిందని ఆయన తెలిపారు. ముఖ్యంగా జిల్లాలో 63 ప్రాంతాల్లో ప్రమాద స్థలాలుగా గుర్తించి వాటికి కావలసిన జాతీయ రహదారి నియమాలు కలిగిన ప్రమాద నివారణకు సంబంధించిన బోర్డులను డివైడర్లను రోడ్డుపై ఏర్పాటు చేస్తామన్నారు. ప్రమాదాల నివారణకు సిగ్నల్ లైట్లు ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి సిఐ వరప్రసాద్ .రామాపురం ఎస్సై కొండారెడ్డి. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.